

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**ఒక రోజు ముందే పింఛన్లు** 4
రేపు పంపిణీకి ఏర్పాట్లు

**జగన్ చెప్పినవన్నీ అబద్ధాలే** 10
- కాదని నిరూపిస్తే బహిరంగ క్షమాపణ
- మంత్రి సత్యకుమార్ సవాల్



## శోకతప్త హృదయాలతో.. రామ్మూర్తినాయుడికి ఘనంగా కర్మక్రియలు

- హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం
- కన్నీటిపర్యంతమైన బంధువులు, అభిమానులు

5

# వాట్టే పెర్ఫార్మెన్స్.. జగన్!

- అబద్ధాల ప్రచారానికి సుద్దపూస అభినయం
- వాస్తవాలను వక్రీకరించేందుకు విశ్వ ప్రయత్నం
- ఏ దొంగా.. తానే దొంగనని చెప్పుకోడు
- మీడియా సమావేశంలో జగన్ సారాంశమిదే..
- ఎఫ్‌బీఐ పత్రాల్లో తన 'పేరు' లేదంటూ పిచ్చివాదన
- చంద్రబాబుకంటే తానే గొప్పవాడినంటూ థియరీ
- సెకీతో కుదుర్చుకున్న ఒప్పందాలే గొప్పవని వాదన
- ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ చార్జీలపైనా అబద్ధాలే
- ఒప్పంద పత్రాల్లో ఆ విషయమే లేకపోవడం విడ్డూరం
- అసలు తేల్చకుండా.. అధికారపక్షంపై బురద
- తనకు అవార్డిచ్చి.. సత్కరించాలంటూ కొత్త డిమాండ్
- ఎఫ్‌బీఐ నుంచి బాబాయిలు వస్తున్నారు..
- సత్కారానికి సిద్ధంగా ఉండు జగన్‌రెడ్డీ!

2



## సీఎం చంద్రబాబు పెద్దమనసు | 4 | శేషాచల లింగేశ్వరుడిని దర్శించుకున్న చంద్రబాబు

### లోపలి పేజీల్లో..

**భూ సమస్యలు.. మోసాలు**
- ప్రజావినతుల కార్యక్రమానికి క్యూ కట్టిన బాధితులు
- అర్జీలు స్వీకరించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ, నాయకులు

8

**పిల్లల దత్తత చట్టబద్ధంగా ఉండాలి**
- అమ్మినా, కార్మికులుగా మార్చినా కఠిన చర్యలు
- మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

7

**అసమానతలను రూపుమాపిన సంఘ సంస్కర్త పూలే**
- అణగారిన వర్గాలకు ఆయన సేవలు చిరస్మరణీయం
- టీడీపీ కేంద్ర కార్యాలయం, సచివాలయంలో నివాళి

6

**కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం**
- రేపు తమిళనాడులో తీరం దాటే అవకాశం
- దక్షిణకోస్తాకు వర్షసూచన

10

## తిరుమలకు పూర్వ వైభవం



- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రక్షాళనకు చర్యలు
- సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం
- ప్రసాదాల నాణ్యతపై భక్తుల సంతృప్తి
- దేవాదాయ మంత్రి ఆనం వెల్లడి

7

## అన్నదాతలూ.. ఆందోళన వద్దు

- రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- ధాన్యం మొత్తం మిల్లులకు తరలిస్తాం
- 24 శాతం తేమ ఉన్నా కొనుగోలు చేయాలని ఆదేశించాం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా

10



## జగన్ పరువు నష్టం దావా వేస్తే స్వాగతిస్తాం



- కోర్టులోనే ఆయన నిజస్వరూపం బయటపడుతుంది
- అసలు పరువేలేని జగన్ దావా వేస్తాననటం హాస్యాస్పదం
- విద్యుత్ కొనుగోళ్లపై జగన్ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలే
- టీడీపీ నేత అనం వెంకటరమణారెడ్డి ధ్వజం

8

## సోషల్ మీడియా సైకోల అరెస్ట్‌లో తప్పేముంది?

- విజయబాబుపై హైకోర్టు ఆగ్రహం
- పిటిషన్ కొట్టివేత, రూ. 50 వేల జరిమానా
- రాజకీయ దురుద్దేశంతో పిటిషన్ వేశారని మండిపాటు
- ఇష్టానుసారం అసభ్య పోస్టులు కుదరవని స్పష్టీకరణ

10

## మత్తు భూతం కట్టడికి 'ఈగల్'

- ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- అమరావతిలో కేంద్ర కార్యాలయం
- జిల్లాల్లో యూనిట్ కార్యాలయాలు
- విచారణకు ఐదు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు

7



## జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చంద్రబాబు పాలన

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఉద్ఘాటన
- బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు
- ఏపీ చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.39 వేల కోట్లు కేటాయింపు
- విద్యతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత
- పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత శిక్షణ
- బీసీలను అణగదొక్కిన జగన్
- పూలేకు మంత్రి సవిత ఘన నివాళులు

6

# వాట్టే పెర్ఫార్మెన్స్.. జగన్!

- అబద్ధాల ప్రచారానికి సుద్దపూస అభినయం
- వాస్తవాలను వక్రీకరించేందుకు విశ్వ ప్రయత్నం
- ఏ దొంగా.. తానే దొంగనని చెప్పుకోడు
- మీడియా సమావేశంలో జగన్ సారాంశమిదే..
- ఎఫ్‌బీఐ పత్రాల్లో తన 'పేరు' లేదంటూ పిచ్చివాదన
- చంద్రబాబుకంటే తానే గొప్పవాడినంటూ థియరీ
- సెకీతో కుదుర్చుకున్న ఒప్పందాలే గొప్పవని వాదన
- ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ చార్జీలపైనా అబద్ధాలే
- ఒప్పంద పత్రాల్లో ఆ విషయమే లేకపోవడం విడ్డూరం
- అసలు తేల్చకుండా.. అధికారపక్షంపై బురద
- తనకు అవార్డిచ్చి.. సత్కరించాలంటూ కొత్త డిమాండ్
- ఎఫ్‌బీఐ నుంచి బాబాయిలు వస్తున్నారు..
- సత్కారానికి సిద్ధంగా ఉండు జగన్‌రెడ్డీ!



అమరావతి (చైతన్య రథం): విద్యుత్ ముడుపుల వ్యవహారం గుప్పుమన్న మూడు రోజులకుగాని తాడేపల్లి గుడారంనుంచి సౌండ్ చేయని మాజీ సీఎం.. ఈ మూడురోజుల్లో రాయించుకున్న స్క్రిప్ట్‌ను అప్పగించడంలో అద్భుతమైన పర్ఫార్మెన్స్ చూపించారు. తిమ్మిని బమ్మిచేయగల అబద్ధాల ప్రావీణ్యాన్ని గుర్తించి సత్కారం చేయాల్సిందిపోయి.. అధికారపక్షం అనవసర విషయాలను కెలుకుతుందంటూ ప్రెస్‌మీట్ సీన్‌ను ఆసాంతం రక్తికట్టించే ప్రయత్నం చేశారు. కిందపడినా మీదమాట మానని జగన్. తనకు సత్కారం చేయకుండా, అవార్డు ఇవ్వకుండా నిందలు వేయడం దారుణమంటూ జగన్ తన భ్రష్టరాజకీయాన్ని మరోసారి ప్రదర్శించారు. పైగా జగన్ 'సచ్ఛీలత'ను శంఖిస్తూ యూఎస్ కోర్టు డాక్యుమెంట్లే సవాలక్ష ప్రశ్నలను సంధిస్తుంటే.. అవన్నీ 'తూచ్' అంటూ వెర్రినవ్వుల సమాధానమివ్వడం -జగన్ నేరపూరిత రాజకీయ ప్రావీణ్యానికి పరాకాష్ట. మీడియాముందు.. అనుకూల మీడియా ద్వారా జనంలోకి తన పాతివ్రత్యాన్ని ప్రూవ్ చేసుకోవడానికి జగన్ చేసిన 'మేక వన్నె అభినయం' రక్తికట్టలేదు సరికదా.. బూమరాంగైంది.

రాష్ట్ర భవిష్యత్‌ను ఫణంపెట్టి.. విద్యుత్ కొనుగోలులో గత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దారుణ అవినీతికి పాల్పడ్డారన్నది ఎఫ్‌బీఐ డాక్యుమెంట్లు బయటపెట్టిన నిఖార్సైన నిజం. జగన్ కక్కుర్తి చర్య కారణంగా -రాష్ట్ర ప్రజలపై దాదాపు రూ.2 లక్షల కోట్ల రూపాయల భారం మోపారన్నది అందులోని సారాంశం. బహిర్గతమైన డాక్యుమెంట్లలో పచ్చినిజాలు వెలుగు చూస్తున్నా.. గురువారం తగుదునమ్మా అని మీడియా ముందుకొచ్చిన జగన్ అలవాటయిన అబద్ధాలనే అద్భుత నటనతో అలవోకగా వల్లెవేశారు. తన కక్కుర్తి చర్యను కప్పిపుచ్చుకునే సాహసం చేశారు. వెలుగుచూసిన నిజాలన్నీ అబద్ధాలేనంటూ.. మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం చేశారు. ఎక్కడ అవినీతి జరిగిందని చెప్తున్నారో.. అక్కడ జాతికి మేలు చేకూర్చే నిర్ణయాన్నే తీసుకున్నానంటూ ఏమాత్రం తడబాటులేకుండా చెప్పుకున్న జగన్.. -ఒకవేళ ఆ రోజు ఆ 'ఆఫర్'ను తీసుకొని ఉండకపోతే.. ఎందుకు వదిలేశారని ఇదే మీడియా, ప్రజలు ప్రశ్నించి ఉండేవారని 'రివర్స్' అటాక్‌కు దిగడం ప్రెస్‌మీట్‌లో హైలెట్. నిజాలను అబద్ధాలుగా వక్రీకరిస్తూనే.. నిజాలు రాసిన ప్రధాన పత్రికలపై పరువు నష్టం దావా



వేస్తానంటూ పబ్లిక్‌గా బెదిరింపులకు దిగడం జగన్ తెంపరితనానికి పరాకాష్ట. అంతర్జాతీయ ఆర్థిక నేరగాడిగా కేసులు ఎదుర్కొంటూ పరువును పాతాళానికి తొక్కేసుకున్న జగనే.. రివర్స్‌లో పరువునష్టం బెదిరింపులకు దిగడం సిగ్గుచేటు. అసలు పరువేలేని జగన్ దావా వేస్తాననడం పెద్ద జోక్ అయితే.. జగన్ సవాల్‌ను స్వాగతించిన అధికారపక్షానికి సమాధానం ఇవ్వలేకపోవడం రాజకీయ పిరికితనానికి నిదర్శనం.

'ఒక్క ఛాన్స్' సింపతీతో గద్దెనెక్కిన జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనాకాలంలో వ్యవస్థలను భ్రష్టుపట్టించినట్టే.. పటిష్టమైన విద్యుత్ వ్యవస్థనూ నట్టేట ముంచారన్నది కళ్లముందు కనిపించే నిజం. తన పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుతూ.. తన అవినీతి బండారానికి ముసుగేస్తూ.. తానేదో విద్యుత్ వ్యవస్థను ఉద్ధరించానని జగన్ గొప్పలు చెప్పుకోవడం గురువారంనాటి మీడియా సమావేశంలో హైలెట్. అంతర్జాతీయ, జాతీయస్థాయిలో వివిధ దర్యాప్తు సంస్థలు జగన్‌ను అవినీతిపరుడుగా తేల్చినా.. జగన్‌రెడ్డి ఇంకా అవే అబద్ధాలతో ప్రజలను మోసగించే ప్రయత్నమే చేస్తున్నారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను చంద్రబాబు దెబ్బతీశారన్న అబద్ధపు ప్రచారం తప్ప.. జగన్ అవినీతిని నిర్ధారిస్తూ బహిర్గతమైన ఎఫ్‌బీఐ డాక్యుమెంట్లపై ఒక్క మాటా మాట్లాడకపోవడం -జగన్ డైవర్షన్ రాజకీయానికి నిదర్శనం. రూ.1750 కోట్ల రూపాయల మేర జగన్‌కు ముడుపులు ముట్టాయని ఎఫ్‌బీఐ కేసు డాక్యుమెంట్లు స్పష్టం చేస్తున్నా.. అసలు తన పేరే ఎక్కడా లేదని జగన్ పదేపదే చెప్పుకోవడంలోని మర్మాన్ని ప్రజలు అర్థం చేసుకోకపోరు. అమెరికాలోని సెక్యూరిటీ సంస్థ పెట్టిన కేసులో స్పష్టంగా ఆంధ్రా చీఫ్ మినిష్టర్ అని పదే పదే వ్రాసినా.. నా 'పేరు' ప్రస్తావించలేదంటూ 'సుద్దపూస' అభినయాన్ని ప్రదర్శించడం జగన్‌కే చెల్లింది.

సోలార్ విద్యుత్ కొనుగోలులో వెలుగు చూసిన అవినీతిని అస్సలు ప్రస్తావించకుండా.. ఎదురుదాడికి దిగడం జగన్‌కు అలవాటైన రాజకీయమే. 'నేనే సంపద సృష్టించాను. ఇంకో పాతికేళ్లకు అత్యంత చవకగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసి.. లక్ష కోట్లు మిగిల్చానని అతి తెలివి ప్రదర్శిస్తూ.. జనాన్ని నమ్మించడానికి సెకీ లేఖలను ప్రదర్శించడం కపట రాజకీయాన్ని తేటతెల్లం చేసింది.

మీడియాముందు జగన్ కక్కిన కుట్రలో కీలకాంశం -సోలార్ విద్యుత్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కువ ధరకుకొంటే.. తాను అందులో సగం ధరకే కొనుగోలు చేశానన్నది. ఏ సంవత్సరంలో ఎవరు ఏ ధరకు కొన్నారన్న విషయాన్ని జగన్ మరుగున పెట్టడం అతి తెలివిలో భాగం. -2021లో జగన్ కొన్న రేటుకి, 2015లో చంద్రబాబు కొన్న రేటుకి పోలికపెట్టి.. లెక్కలు చెప్పడం జగన్ కపట రాజకీయాన్ని తేటతెల్లం చేసింది. వాస్తవానికి 2010లో సోలార్ పవర్ యూనిట్ రూ.12.16 ఉంది. 2016నాటికి రూ.5.30కి తగ్గింది. 2020నాటికి రూ.1.99కే చేరింది. కానీ జగన్ మాత్రం 2021 డిసెంబర్లో రూ.2.49 ధరకు కొనడాన్ని గొప్పగా చెప్పుకోవడం విడ్డూరం. సోలార్ పవర్ యూనిట్ ధర రూ.1.99కి దొరికే సమయంలో.. రూ.2.49కి ఎలా కొన్నారన్న ప్రశ్నకు జగన్ చెబ్తోన్న సమాధానం.. 2015లో చంద్రబాబు రూ.4.63కి కొన్నారని. ఈ పిచ్చి లాజిక్‌తో జనాన్ని నమ్మించడానికే జగన్ చేసిన ప్రయత్నం పూర్తిగా వికటించింది. 2015లో అనాటి సీఎం చంద్రబాబు ఆనాటి విద్యుదుత్పత్తి ధరలతో పోల్చిచూస్తే.. అన్ని రాష్ట్రాలకంటే తక్కువ రేటుకే విద్యుత్ కొనుగోలు చేశారన్నది రికార్డులే చెప్తున్నాయి. ఏడేళ్ల తరువాత జగన్ పక్క రాష్ట్రాలకంటే ఎక్కువ ధరకు కొనడం వెనుక రూ.1750కోట్లు చేతులు మారాయన్నది అసలు వివాదం. ప్రజలు అడుగుతున్నది కూడా అదే. అమెరికా కోర్టులు ఫిక్స్ చేసిందీ ఇక్కడే. అసలు వివాదంమీద సమాధానం దాటవేసిన జగన్.. 2015లో చంద్రబాబు కొన్న ధరకంటే.. 2021లో తాను పెట్టిన ధర తక్కువని వితండ వాదానికి దిగడం దిగజారుడు రాజకీయం. గత దశాబ్దకాలంలో విండ్ ఎనర్జీ ధర కిలోవాట్‌కు రూ.7నుంచి రూ.3కి తగ్గింది. అలాగే, సోలార్ ఎనర్జీ ధర రూ.8నుండి రూ.2.5కి తగ్గింది. అందుకు సాంకేతిక అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, ప్యానల్స్‌లో స్టోరేజ్ కెపాసిటీ, వృథా నియంత్రణ, లార్జ్‌స్కేల్ ఎకనామిక్స్, కార్బన్ క్రెడిట్స్ కాంపిటీషన్, చంద్రబాబు చేపట్టిన విద్యుత్ సంస్కరణలతో ప్రజలు పవర్ ఉత్పత్తిపై దృష్టిపెట్టడంలాంటి కారణాలు అనేకం.

ఇది దేశ, ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోన్న ధోరణి. ఇక మునుపటి చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 10,000 మెగావాట్ల సామర్థ్యంగల సోలార్, విండ్ ప్రాజెక్టులు నెలకొల్పారు. దాంతోపాటు అప్పట్లో లభించిన తక్కువ ధరలకు పీపీఏలూ వేశారు. దానిని రద్దుచేసి, కోర్టులద్వారా అనవసరంగా వాటికి జగన్ చెల్లించిన మూల్యాన్ని మీడియా సమావేశంలో ప్రస్తావించకపోవడం జగన్ 'సుద్దపూస' రాజకీయానికి నిదర్శనం.

పైగా.. జగన్ తన ప్రభుత్వం సెకీతో చేసుకొన్న ధరలను పాత పీపీఏ ధరలతో పోల్చి, 'రూ.2.90 రూపాయల తక్కువకు కేంద్రం ఇస్తోంది కాబట్టి, అదీ ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ చార్జీలు లేవు కాబట్టి, సెకీ ఆఫర్‌కు వెళ్లాము. ఇక్కడ థర్డ్ పార్టీ ప్రమేయం లేదు. అవినీతికి ఆస్కారం లేదు. పైగా అమెరికాలోని సెక్యూరిటీ సంస్థ డాక్యుమెంట్లలో నా 'పేరు' ఎక్కడా లేదం'టూ అద్భుతమైన హావభావాలు ప్రదర్శించడంలోనే అర్థమవుతుంది -అవినీతి పొగవెనుక నిప్పు ఎంతుందన్నది. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలు యూనిట్‌ను రెండు రూపాయలకంటే తక్కువకు ఎందుకు తయారు చేసుకోగలవంటే -ఎక్కువగా ఎడారులు వున్నాయి కనుక, ఇర్రేడియేషన్ ఎక్కువ కనుక.. అంటూ మరో అబద్ధపు థియరీని ప్రస్తావించారు జగన్. మరి -ఏపీ స్టేట్‌లో రాయలసీమ రీజియన్ కూడా అనుకూలమనే విషయాలను ఎందుకు ప్రస్తావించలేదో జగనే సమాధానం చెప్పాలి. పైగా జగన్ చెప్తున్నట్టు -ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ చార్జీలు ఉండవన్న విషయం ఆనాటి ఒప్పందాల్లో ఎక్కడా కనిపించడం లేదు. పైగా ఎక్కడినుంచో విద్యుత్‌ను కొనుగోలు చేయడంకంటే.. రాష్ట్రంలోని అనుకూల ప్రాంతంలో ప్రాజెక్టులు నెలకొల్పి 'ఉత్పత్తి-వినియోగా'నికి ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారన్న అంశాలకు సమాధానం లేదు. అదే జరిగివుంటే -రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యేవి.. జీఎస్టీల రూపంలోనూ రాష్ట్రానికి ఆదాయం వచ్చి ఉండేది. జగన్ స్వార్థపూరిత నిర్వాకంతో.. రాష్ట్రం భారీగా నష్టపోయిన అంశాన్ని మీడియా సమావేశంలో ఉద్దేశపూర్వకంగా దాచారు జగన్.

కేవలం తన లంచాల భాగోతంనుంచి ప్రజలని కన్ఫ్యూజ్ చేయటానికి, ఏడేళ్లనాటి ధరలతో కంపేర్ చేయడం, టెక్నాలజీ పెరిగే కొద్దీ ఉత్పత్తి ధరలు తగ్గుతాయన్న విషయాన్ని ప్రజలు గ్రహించకుండా చేయడానికి జగన్ చాలా ప్రావీణ్యాన్నే ప్రదర్శించారు. చంద్రబాబు హయాంలో కుదుర్చుకున్న పీపీఏలపై ఇప్పటికీ అబద్ధాలు చెప్తోన్న జగన్.. చట్టబద్ధమైన అప్పటి పీపీఏల్లో ఎలాంటి లోటు పాట్లు లేవని, అవి రాష్ట్రానికే కాదు, దేశానికీ ఉపయుక్తమని కేంద్రం ఇచ్చిన కితాబును.. ఫేక్ ప్రచార హీరో దాచడం మరీ దారుణం. 2015లో చంద్రబాబు కొన్న సోలార్ పవర్ యూనిట్‌తో పోలుస్తున్న జగన్, 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్.. అదే సోలార్ విద్యుత్‌ను యూనిట్‌కు రూ.14 పెట్టి కొన్న విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదో జగనే సమాధానం చెప్పాలి. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందేకొద్దీ సోలార్ పవర్ ధరలు తగ్గుతాయని జగన్‌కు తెలియక కాదు, చంద్రబాబు ప్రభుత్వంపై బురదజల్లితే తాను గొప్పవాడినని ప్రజలు నమ్ముతారన్న అతి తెలివి.

## జగన్ సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు

సాంకేతిక అభివృద్ధితో సోలార్ విద్యుత్ ధరలు భారీగా తగ్గిన కాలంలో.. యూనిట్ ధర రూ.2.49కు ఒప్పందం చేసుకోవడంలో మతలబేమిటి? సెకీ కేంద్ర ప్రభుత్వ సంస్థే అయితే.. 'విద్యుత్ కొనుగోలు ఆఫర్' ఇతర రాష్ట్రాలకు ఇవ్వకుండా ఏపీ ప్రభుత్వానికి మాత్రమే లేఖ రాయటంలో అంతర్యమేమిటి? తన అవినీతి నిర్వాకంతో రాష్ట్రంపై భారీ విద్యుత్‌భారం మోపిన జగన్.. ఏటా రూ.44వేల కోట్లు నష్టం చేకూర్చడం నిజం కాదా? కేవలం రూ.2కే యూనిట్ విద్యుత్ వచ్చే అవకాశాలున్న పీపీఏలను రద్దుచేసి.. సెకీ మాటున వేరొక విద్యుదుత్పత్తి కంపెనీతో ఒప్పందం చేసుకోవడం వెనుక ఏం రహస్యం దాగివుంది? ఒప్పందంలో కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఉన్నాయి, థర్డ్ పార్టీకి ఆస్కారం లేదంటున్న జగన్.. ఎఫ్‌బీఐ డాక్యుమెంట్లు బోగస్ అని నిరూపించగలరా? ఈ ప్రశ్నలకు కదా జగన్ సమాధానం ఇవ్వాల్సింది.

## బాబాయిలు రావడం ఖాయం?

అద్వితీయమైన తెలివి తేటలతో రాష్ట్రానికి భారీగా సంపద సృష్టించానని చెప్పుకున్న జగన్ -'సుద్దపూస' అభినయంతో సత్కారం కోరుకున్నారు. కనీసం అవార్డయినా ఇవ్వాలన్న జగన్ డిమాండుకు జనం నవ్వుకుంటున్నారు. కాకపోతే.. జగన్ దగాకోరు రాజకీయాలకు రాష్ట్ర ప్రజలు ఎప్పుడో అవార్డిచ్చారన్న విషయాన్ని జగన్ విస్మరించడం దారుణం. సార్వత్రిక ఎన్నికలకు ముందు 'వైనాట్ వన్ సెవెంటీఫైవ్' అంటూ రెచ్చిపోయిన జగన్‌ను 'పదకొండు స్థానాలకు' పరిమితం చేయడం కంటే గొప్ప సత్కారం ఏముంటుంది. 'అబద్ధాల జగన్' అంటూ ప్రజలిచ్చిన అవార్డును మించినదేముంటుంది? పదకొండు స్థానాల బలంకూడా లేని తనకు సీఎం ప్రొటోకాల్ భద్రత కల్పించాలని, జనమివ్వని ప్రతిపక్ష హోదా కనీసం చంద్రబాబైనా ఇవ్వాలని గొంతెమ్మ కోర్కెలు కోరుతున్న జగన్.. సత్కారం కోరుకోవడంలో తప్పులేదు. తన 'అవినీతి ప్రతిభ'ను గుర్తించి సత్కారం చేయాలన్న జగన్ డిమాండ్‌లో నిజాయితీవుంటే.. అమెరికా నుంచి ఎఫ్‌బీఐ బాబాయిలు రాకపోరు, సత్కారం చేయకపోరు! జగన్ ఆశ నెరవేరాలని కోరుకుందాం!!

## ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




# ముప్పయ్యేళ్ల మహోజ్వల ఘట్టాలు కొన్ని...

- సెప్టెంబరు 1, 1995 న నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 01-09- 2024 నాటికి 30 వసంతాలయ్యాయి.
- అకుంఠిత దీక్షతో, అవిశ్రాంత కృషితో తెలుగువారిని అగ్రస్థాయికి చేర్చడానికి తన జీవితాన్ని అంకితం చేశారు
- అడుగడుగునా ఆపదలు, అవమానాలను అధిగమిస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన కోసం అహరహరం భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ మరింత ఉన్నతికి చేరుస్తున్నారు
- ప్రతి నలుగురు ప్రవాస భారతీయుల్లో ఒకరు తెలుగు బిడ్డ ఉన్నారంటే అది మన చంద్రన్న చలువే అంటే అతిశయోక్తి లేదు
- విజన్ 2020 తో హైదరాబాదును సింగపూర్ కు ధీటుగా తీర్చిదిద్దారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి గ్రామం నుండి కొందరు సైబరాబాద్ లో ఉద్యోగాలు, ఉపాధి పొందుతున్నారంటే అది చంద్రన్న కఠోర కష్టమే.
- విద్యుత్ వెలుగులకు ఆద్యుడు ఆయనే.. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయనకు ఆయనే సాటి, రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో సృజన శీలత కనపరచారు
- వ్యవసాయక రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయడానికి పెట్టుబడులు ఆకర్షించారు, ఆకర్షిస్తున్నారు.
- విద్య వైద్య రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు
- పరిపాలనా సంస్కరణలతో స్మార్ట్ గవర్నెన్స్ తెచ్చి దేశానికి ఆదర్శమయ్యారు
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను సొంత కాళ్లపై నిలబెట్టే వినూత్న సంక్షేమ పథకాలు అమలు చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన పేదల పెన్నిధి మన చంద్రన్న
- మహిళా సాధికారతకు పెట్టింది పేరు మన చంద్రన్న
- ఉద్యోగులు, కార్మికుల సంక్షేమంలో ఆయనకు సాటి మరొకరు లేరు.
- శాంతిభద్రతల పరిరక్షించారు... మత సామరస్యాన్ని నెలకొల్పారు.
- తెలుగు వారికి సౌభాగ్యం చేకూర్చే వనరుల్లో ఆయనొక పెద్ద వనరు
- డేర్ టు డ్రీమ్, స్ట్రైవ్ టు అచీవ్ అన్న వజ్రాయుధాన్ని తెలుగుజాతికి అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మన చంద్రన్న
- 17 మంది ఏపీ ముఖ్యమంత్రుల్లో దీర్ఘకాలం సీఎంగా ఉన్నది మన చంద్రన్నే
- 2004లో టీడీపీ గెలిచి ఉంటే ఈపాటికే ఉమ్మడి ఏపీలోని ప్రతి జిల్లా కేంద్రం మినీ సైబరాబాద్ అయ్యేది
- 2019లో గెలిచి ఉంటే ఈపాటికే పోలవరం నదుల అనుసంధానం పూర్తి చేయబడి కరువు రహిత ఆంధ్ర ప్రదేశ్ అవతరించేది.
- అమరావతి పూర్తి చేయబడి ఉంటే ప్రతి తెలుగు బిడ్డ గర్వించే ప్రపంచ స్థాయి ప్రజా రాజధానిగా విలసిల్లేది.
- మాఫియా పార్టీ పెట్టే కుల, మత, ప్రాంతీయ చిచ్చులను, అబద్ధాల ప్రచారాలను ఓడిద్దాం.. రాజకీయ సుస్థిరత సాధించి చంద్రన్న సారథ్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించుకుందాం.

# సీఎం చంద్రబాబు పెద్దమనసు

నారావారి పల్లె (చైతన్య రథం): అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న నలుగురికి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించి తానున్నానని భరోసా కల్పించారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. తమకు దిక్కెవరని తల్లడిల్లుతున్న అర్తులను ఆర్థికంగా ఆదుకుని మరోసారి మానవత్వం చాటుకున్నారు. గురువారం రాత్రి నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటివద్ద తనను కలిసి సమస్యను చెప్పుకున్న బడుగు వర్గాలకు చంద్రబాబు భరోసా కల్పించారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న నలుగురికి సీఎం సహాయ నిధి నుంచి చెక్కులను పంపిణీ చేశారు. వాయల్పాడు మండలానికి చెందిన జె కుసుమ కుమారి తన పదమూడేళ్ల కుమార్తె మానస అనారోగ్య పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అంకుల ఆస్పత్రిలో ఊపిరితిత్తుల సమస్యకు చికిత్స తీసుకుంటున్న వీడియోను ముఖ్యమంత్రికి పంపించి.. తన ఆర్థిక పరిస్థితిని విన్నవించుకున్నారు. బిడ్డకోసం తల్లడిల్లుతున్న కుసుమకుమారి ఇబ్బందికి చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించారు. అలాగే, చంద్రగిరి మండలం శేషాపురానికి చెందిన పాదిలి శారద కుమారుడు 19ఏళ్ల హర్షవర్ధన్ బాబు కిడ్నీవ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో.. ఆర్థికంగా భరోసా కల్పిస్తూ రూ. మూడు లక్షల చెక్కును సీఎంఆర్ఎఫ్ కింద అందించారు. ఇక తిరుపతి గ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తి.. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న తల్లి పరిస్థితి, తన ఆర్థిక పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించటంతో.. సీఎం రిలీఫ్ ఫండ్






నుంచి రూ. 2లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. చంద్రగిరి మండలం చిన్న రామాపురానికి చెందిన టీ కృష్ణయ్య మెడమీద గడ్డలతో తన ఆరోగ్య, ఆర్థిక పరిస్థితి సరిగా లేదని చెప్పుకోవడంతో.. రూ.1.5లక్షల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మనసుతో అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, చంద్రగిరి ఎంఎల్ఏ పులవర్తి నాని తదితరులు పాల్గొన్నారు.



## పూలేకు సీఎం ఘన నివాళి

అమరావతి (చైతన్య రథం): మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి. బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆయన చూపిన బాట అనుసరణీయం. అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళు తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను' అని పేర్కొన్నారు.

## శేషాచల లింగేశ్వరుడిని దర్శించుకున్న చంద్రబాబు

నారావారిపల్లి (చైతన్య రథం): కందులవారిపల్లి సమీపాన ఉన్న శ్రీ శేషాచల లింగేశ్వర స్వామిని గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దర్శించుకున్నారు. రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేష్, కుటుంబ సభ్యులతో ఆలయానికి వెళ్లిన ముఖ్యమంత్రి శేషాచల లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# ఒక రోజు ముందే పింఛన్లు

## రేపు పంపిణీకి ఏర్పాట్లు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పింఛన్ లబ్ధిదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఒక రోజు ముందే పింఛన్ పంపిణీ చేస్తోంది. డిసెంబర్ 1న ఆదివారం కావడంతో.. ఒకరోజు ముందుగా ఈ నెల 30న పింఛన్ పంపిణీ చేయనున్నారు.

మరోవైపు ప్రతి నెలా కొందరు పింఛన్ తీసుకోలేకపోతున్నారు.. అందుకే ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై మూడు నెలలకోసారి పింఛన్ తీసుకునేలా మరో వెసులుబాటు కల్పించింది. అంటే రెండు నెలలు వరుసగా తీసుకోకపోతే, మూడో నెలలో కలిపి ఒకేసారి (రూ.12వేలు) డబ్బుల్ని తీసుకోవచ్చు. అంతేకాదు ఒకవేళ పింఛన్ తీసుకునే లబ్ధిదారుడు చనిపోతే, ఆ మరుసటి నెల నుంచే ఆయన భార్యకు వితంతువు పింఛన్ అందిస్తారు.

గతంలో కూడా సెప్టెంబరు 1న ఆదివారం కావడంతో ఆగస్టు 31నే పింఛన్ పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సారి కూడా అదే విధానాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోంది. డిసెంబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీనే పింఛన్లు పంపిణీ చేసేలా అధికారులు సిద్ధమయ్యారు. ఈ నెల 28న లబ్ధిదారుల సంఖ్య మేరకు పింఛన్ డబ్బుల్ని బ్యాంకు అకౌంట్‌లో ప్రభుత్వం జమ చేయనుంది. ఈ నెల 29న ఆ డబ్బుల్ని సచివాలయ సిబ్బంది విత్ డ్రా చేసి 30న లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం చంద్రబాబు సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పెన్షన్ల పంపిణీలో పాల్గొంటున్న విషయం తెలిసిందే.

కాగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అంతేకాదు కొత్తగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంది. జనవరి నుంచి కొత్త పింఛన్లు అందజేయాలని ప్రభుత్వం భావిస్తోంది.



అయితే వరుసగా మూడు నెలల పాటు పింఛన్ తీసుకోని వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి పింఛను నిలిపివేస్తారు. ఇలాంటివారు.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్ల ద్వారా పింఛను నిలిచిన మూడు నెలల లోపు పునరుద్ధరించుకోవడానికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. వారికి బకాయిలు ఇవ్వకుండా.. ప్రభుత్వం అనుమతించిన నెల నుంచి పింఛను అందజేస్తారు.

గత ప్రభుత్వ హయాంలో కచ్చితంగా ఏ నెల పింఛన్.. ఆ నెలలోని తొలి నాలుగైదు రోజుల్లో తీసుకోవాల్సిందే. ఆ తర్వాత లబ్ధిదారులు సచివాలయాలకు వెళ్లినా డబ్బులు ఇచ్చేవారు కాదు. అంతేకాదు రెండు నెలలు వరుసగా పింఛన్ తీసుకోకపోయినా రద్దు చేసేవారు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వం లబ్ధిదారులు వరుసగా రెండు నెలల పింఛన్ తీసుకోకపోయినా.. మూడో నెల ఒకేసారి డబ్బుల్ని తీసుకునే వెసులుబాటు కలిపించింది. గత ప్రభుత్వంలో పింఛన్ తీసుకునే లబ్ధిదారుడు చనిపోతే.. అతడి భార్యకు వితంతువు పింఛన్ మంజూరు చేయాలంటే కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం పింఛన్ లబ్ధిదారుడు చనిపోతే ఆయన భార్యకు వెంటనే ఆ పింఛన్‌ను బదలాయిస్తారు. భర్త మరణ ధృవపత్రాలను సచివాలయాల్లో అందజేస్తే ఆ మరుసటి నెల నుంచి వితంతు పింఛన్ అందిస్తారు.



# శోకతప్త హృదయాలతో..

రామ్మూర్తినాయుడికి ఘనంగా కర్మక్రియలు ◆ హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం

## కన్నీటిపర్యంతమైన బంధువులు, అభిమానులు



చంద్రగిరి (చైతన్య రథం): భవబంధాలను తెంచుకుని నారా రామ్మూర్తినాయుడు దిగ్గిగంతాలకు వెళ్లిపోయారన్న సమాచారాన్ని నారావారిపల్లె ఇంకా జీర్ణించుకోలేక పోతోంది. నారావారిపల్లెలో గురువారం రామ్మూర్తినాయుడి కర్మక్రియలు గంభీర వాతావరణంలో సాగాయి. శోకతప్త హృదయాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం సమక్షంలో - రామ్మూర్తినాయుడి కుమారుడు నారా రోహిత్ కర్మక్రియలు నిర్వహించారు. సోదరుడి కర్మక్రియలకు చంద్రబాబు సహా ఆయన సతీమణి భువనేశ్వరి, ఐటీ మంత్రి లోకేశ్‌తోపాటు నారా కుటుంబసభ్యులు హాజరయ్యారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్‌తో పాటు పలువురు తెదేపా ఎమ్మెల్యేలు, నేతలు కర్మక్రియలకు హాజరై ఘన నివాళి అర్పించారు.

నారా ఖర్జూరనాయుడు, అమ్మణమ్మ దంపతులకు 1952లో జన్మించిన మలిచూరుబిడ్డ నారా రామ్మూర్తినాయుడు. రాజకీయాల్లోకి అడుగుపెట్టి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజాభిమానం సంపాదించుకున్న రామూర్తి నాయుడు - గత 14న అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స తీసుకుంటూ కన్ను మూసిన విషయం తెలిసిందే. కర్మక్రియలకు హాజరైన బంధు జనం, అభిమానవర్గం.. పెద్దదిక్కును కోల్పోయామన్న బాధను వ్యక్తం చేయడం గమనార్హం.











# తిరుమలకు పూర్వ వైభవం

- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రక్షాళనకు చర్యలు
- సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం
- ప్రసాదాల నాణ్యతపై భక్తుల సంతృప్తి
- దేవాదాయ మంత్రి ఆనం వెల్లడి



తిరుమల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన తరువాత తిరుమలలో చాలా మార్పులు వచ్చాయని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుమలను ప్రక్షాళన చేయాలన్న సీఎం చంద్రబాబు ఆకాంక్ష మేరకు ఇంకా కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో తిరుమలలో భక్తులు అనేక ఇబ్బందులు పడేవారని.. ప్రస్తుతం సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పిస్తున్నామని తెలిపారు. తిరుమలలో గతంలో అనేక వివాదాలు తలెత్తేవని, ప్రస్తుతం ఎటువంటి వివాదాలు లేకుండా పాలన సాగుతోందన్నారు.

తిరుమల ప్రసాదాల నాణ్యత పెరిగిందని భక్తులు ప్రశంసిస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ప్రతి నెలా తిరుమలకు వచ్చి భక్తుల సౌకర్యాలు మెరుగుపడ్డాయా లేదా అన్నది పరిశీలిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో 5,400 ఆలయాలకు ధూప, దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ.10 వేలకు పెంచామని తెలిపారు. ఈ పథకం కింద కొత్తగా మరి కొన్ని ఆలయాలు దరఖాస్తులు చేసుకున్నాయి. వాటిని పరిశీలించిన తరువాత వాటికి కూడా ధూప, దీప, నేవేద్యాల కోసం పది వేల రూపాయలను మంజూరు చేస్తామన్నారు. తిరుమలలో మఠాల అక్రమాలపై టీటీడీ పాలక మండలి దృష్టి సారించిందని తెలిపారు. మఠాలు, పీఠాలు ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేలా వుండాలని ఆకాంక్షించారు. మఠాలు వ్యాపారాత్మక ధోరణిలో ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

గత ప్రభుత్వంలో తిరుమల ప్రతిష్ఠ దెబ్బతిన్నదని.. కూటమి ప్రభుత్వం తిరుమలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. తిరుమలలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. శ్రీవారి ప్రసాదంలో నాణ్యత, రుచి పెరిగిందని, భక్తులందరూ కూడా స్వామివారి దర్శనం, ప్రసాదాల విషయంలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని.. భక్తులు తమ అభిప్రాయాలను ఫిర్యాదుల పుస్తకంలో ప్రస్తావిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

గత ప్రభుత్వం తిరుమలలో ఫిర్యాదుల పుస్తకం కూడా కనిపించకుండా చేసిందని మంత్రి విమర్శించారు. ఇప్పుడు తాము భక్తులందరికీ ఫిర్యాదుల పుస్తకాన్ని అందుబాటులో ఉంచామన్నారు. భక్తుల సూచనలు, సలహాలను స్వీకరిస్తున్నామని, తిరుమల ఖ్యాతిని పెంచి భక్తులందరికీ సంతృప్తికర సేవలు అందిస్తామన్నారు. అన్నవితరణ కేంద్రం వద్ద కంప్లయింట్ పుస్తకాలను తాను స్వయంగా తనిఖీ చేశానని తెలిపారు. సౌకర్యాలు అన్నీ బాగున్నాయని కంప్లయింట్ పుస్తకంలో భక్తులు రాశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు తిరుమలలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమల శ్రీవారికి నైవేద్య సమర్పణలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూస్తున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు.

### తిరుచానూరు పద్మావతి అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

తిరుచానూరులో జరిగే పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రదక్షిణలు చేసి, వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవోలు గౌతమి, వీర బ్రహ్మంతోపాటు దేవాదాయశాఖ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

- మంత్రి గొట్టిపాటి హామీ



భీమవరం (చైతన్యరథం): ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి త్వరలోనే కచ్చితమైన నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆక్వా రైతులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. హేచరీలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు. విద్యుత్ సరఫరా అవసరానికి తగినట్లు.. కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. సీజనల్ సబ్సిడీపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని పలువురు హేచరీల యాజమాన్యాలు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కోరగా.. దీనిపై మంత్రి వెంటనే స్పం దించారు. హేచరీల యాజమాన్యాలతో సమావేశం కావాలని అధికారులకు సూచించారు. వారిపై ఆర్థిక భారం పడకుండా సమస్యను పరిష్కరించేందుకు తనకు సాధ్యమైనంత త్వరగా నివేదిక అందజేయాలని ఉన్నతాధికారులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. మరోవైపు ఆక్వా రైతుల సమస్యలపై ఇప్పటికే అసెంబ్లీలో చర్చించినట్లు మంత్రి వారికి వివరించారు. త్వరలోనే ఆక్వా రైతుల సమస్యలపై సరైన నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో ఆక్వా రంగం కుదేలయిన సంగతి తెలిసిందే. జగన్ ప్రభుత్వం ఈ రంగంపై సరైన దృష్టి పెట్టలేదు. దీంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## పిల్లల దత్తత చట్టబద్ధంగా ఉండాలి

- అమ్మినా, కార్మికులుగా మార్చినా కఠిన చర్యలు
- మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి




విశాఖపట్నం(చైతన్యరథం): పిల్లల దత్తత చట్టబద్ధంగా ఉండాలని గిరిజన, మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విశాఖ పట్నంలో గురువారం ప్రత్యేక అవగాహ న కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. చట్టబద్ధం కాని దత్తత, పిల్లల అమ్మకాలను నివారించడం, చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించి దత్తతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. మన రాష్ట్రంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 27 శిశుగృహాలు ఉన్నాయ ని తెలిపారు. అనాథలు, వదిలివేయబడి న, అప్పగించబడిన 0-6 సంవత్సరాల వయసు పిల్లలను సంరక్షించడంలో ఈ కేంద్రాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం శిశు గృహాలలో మొత్తం 108 మంది పిల్లలు ఆశ్రయం పొందుతున్నారి తెలిపారు. ఇప్పటివరకు 473 మంది పిల్లలు స్వదేశీ దత్తతకు, 114 మంది పిల్లలు విదేశీ దత్తతకు ఇచ్చి నట్లు చెప్పారు. దత్తత తీసుకునేటప్పుడు అమలులో ఉన్న విధానాలు పాటించాలని సూచించారు.స్వదేశీ దత్తత,విదేశీ దత్తత, బంధువుల నుంచి దత్తత, ఫోస్టర్ కేర్/ ఫోస్టర్ అడాప్షన్ పద్ధతులు దత్తతలో ఉన్నాయని వివరించారు. విదేశాలకు తీసుకువెళ్లి పిల్లలను కార్మికులుగా మార్చి న వారిపై కఠినమైనచట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మత్తు భూతం కట్టడికి 'ఈగల్'

- ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- అమరావతిలో కేంద్ర కార్యాలయం
- జిల్లాల్లో యూనిట్ కార్యాలయాలు
- విచారణకు ఐదు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు

అమరావతి: రాష్ట్రాన్ని గంజాయి, మాదక ద్రవ్యాల రహితంగా చేసే మహాయజ్ఞంలో కీలక ముందడుగు పడింది. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం 'ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) పేరుతో రాష్ట్రస్థాయిలో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజధాని అమరావతిలో ఈగల్ కేంద్ర కార్యాలయం, జిల్లాల్లో యూనిట్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. అమరావతిలో నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, 26 జిల్లాల్లో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు కానున్నట్టు హోంశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. గంజాయి, డ్రగ్స్ సరఫరా, రవాణా నియంత్రణ, నేరాల దర్యాప్తు, విచారణపై ఈగల్ ఫోర్స్ కార్యాచరణ చేపట్టనుంది. ఈగల్ టాస్క్ ఫోర్స్‌లో పనిచేసే సిబ్బందిని డిప్యుటేషన్‌పై తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈగల్ ఫోర్స్‌లో చేరిన యూనిఫాం సర్వీసు ఉద్యోగులకు 30 శాతం ప్రత్యేక అలవెన్సు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.. గంజాయి, డ్రగ్స్ వ్యవహారాల్లో విచారణకు 5ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతిలో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు ఏపీ హై కోర్టుకు నివేదించినట్టు ప్రభుత్వం పేర్కొంది. ఈగల్ ఫోర్సుకు ముందుగా రూ.8.59 కోట్లు కేటాయిస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు.

### కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు మంత్రి గొట్టిపాటి పరామర్శ

భీమవరం(చైతన్యరథం): కేంద్రమంత్రి భూపతివర్మ శ్రీనివాసవర్మను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. శ్రీనివాస్ వర్మ తండ్రి సూర్యనారాయణరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ వర్మ స్వగ్రామమైన నరసా అగ్రహారంలో ఆయన నివాసానికి వెళ్లి సూర్యనారాయణవర్మ చిత్ర పటానికి పూలమాల వేసి మంత్రి గొట్టిపాటి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్, పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు సీతారామలక్ష్మి, బీజేపీ నాయకుడు పాతూరి నాగభూషణం, పార్టీ నేతలు పాల్గొన్నారు.



# మసకబారుతున్న న్యాయవ్యవస్థ ఔన్నత్యం!

కోర్టుల్లో న్యాయ విచారణ ఎండమావిగా మారి కేసుల విచారణ అతీగతీ లేకపోవడంతో ఆర్థిక నేరస్థులు సులవుగా తప్పించుకుంటున్నారు. అనేక అవినీతి కేసుల్లో ప్రథమ ముద్దాయిగావున్న జగన్‌రెడ్డి కనీసం విచారణకు కూడా హాజరుకాకుండా మినహాయింపు ఎలా పొందగలుగుతున్నారన్నది ప్రజల ప్రశ్న. ఆయనపై దాఖలైన కేసులు పుష్కరకాలం దాటినా కనీసం విచారణకు కూడా నోచుకోకపోవడం ఏమిటి? ఇది వ్యవస్థలను మేనేజ్ చేయ్యడం కాదా? అంటున్నారు. అవినీతి కేసులలో ప్రథమ ముద్దాయిగా ఉన్న వ్యక్తి న్యాయ వ్యవస్థను కూడా మేనేజ్ చేసే పరిస్థితిలో ఉండటం దేశ దౌర్భాగ్యం కాదా? దేశ ప్రజాస్వామ్యానికి ఇంతకుమించిన దౌర్భాగ్యం ఏముంటుంది? ఈ దేశంలో న్యాయ వ్యవస్థనైనా మేనేజ్ చేయవచ్చునన్న భావన ప్రజలలో ఏర్పడింది. న్యాయ వ్యవస్థ కూడా అన్ని వ్యవస్థల జాబితాలో చేరిపోవడం ఆందోళనకరం. అనేక కేసులలో నేరస్థుడిగావున్న జగన్‌రెడ్డి న్యాయ వ్యవస్థను మేనేజ్ చేయడం కంటే విషాదం ఏముంటుంది? న్యాయ వ్యవస్థలో కూడా బలహీనతలు ఎప్పటినుంచో ఉన్నా కానీ, ఇంతగా ఎన్నడూ న్యాయవ్యవస్థ బేలతనం ప్రదర్శించ లేదు. గతంలో అవినీతి కేసులో ఈ దేశ ప్రధాని సైతం కోర్టులో విచారణకు హాజరుకాలేదా? ప్రధానమంత్రి కంటే జగన్‌రెడ్డి బిజీగా ఉన్నారా? కేసులు విచారణకు కూడా హాజరుకాకుండా జగన్‌కు మినహాయింపు ఇవ్వడంలో అంతర్యమేమిటి? ముఖ్యమంత్రి పదవి నుంచి జగన్ దిగిపోయి అర్నెల్లయినా.. ఒక్కసారైనా ఆయనను విచారణకు పిలిచారా? జగన్‌రెడ్డి అవినీతి కేసుల విచారణను ఏడాదిలోపు పూర్తి చెయ్యడం అసాధ్యమా? విదేశాలకు వెళ్లాలన్నా ఆయన కోర్టు అనుమతి పొందాల్సి రావడం, బెయిల్‌పై ఉన్న వ్యక్తి శాసన నిర్మాతగా వెలిగిపోవడం, దేశ ప్రజాస్వామ్యానికి, ప్రజలకు తలవంపులు కాదా? అధికారంలోవున్న రాజకీయ నాయకులు తప్పులు చేస్తే విచారణ చేసి దండించడానికి న్యాయవ్యవస్థ ఉంది. మరి అలాంటి న్యాయవ్యవస్థలో ఉన్న వారు అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల అభీష్టానానికి అనుగుణంగా నడుచుకుంటే.. న్యాయ వ్యవస్థకు ఉన్న ఔన్నత్యం, విశ్వసనీయత పరిస్థితి ఏమిటి?

పాతికేళ్ల క్రితం వరకు ఆసియాలోనే అత్యంత అవినీతి దేశంగా పేరుమోసిన సింగపూర్ నేడు ప్రపంచ అవినీతిరహిత సమాజాల్లో నాలుగోస్థానంలో నిలబడింది. మాదకద్రవ్యాల మాఫియాపై మరణశిక్షలతో ఉక్కుపాదం మోపింది. సవాళ్లకు ఎదురెళ్లి స్వీయ స్వప్నాలను సాకారం చేసుకొన్న సింగపూర్ స్ఫూర్తిదాయకమైన అభివృద్ధి సాధించింది. సింగపూర్ స్ఫూర్తిదాయకమైన ప్రస్థానంనుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని ఆ మధ్య ఆ దేశ పర్యటనలో ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. మరి అందుకు మనం ఇప్పటికీ సింగపూర్ స్ఫూర్తిని అమలు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామా? ఏడున్నర దశాబ్దాలకుపైగా సాగుతున్న స్వతంత్ర పయనంలో భారతదేశం ఏదరికి చేరిందో చెప్పడానికి ఉదాహరణ ఇవి చాలు. అంతులేని అవినీతి, ఆర్థిక నేరగాళ్లతో ఇండియా అంతర్జాతీయంగా పరవుమాసిపోతుంది.

నేరగ్రస్త రాజకీయాల ప్రక్షాళనపై మన పాలకుల నోటి మాటలు గట్టి చేతలయ్యేది ఎప్పుడని సుప్రీంకోర్టు తరచుగా నిలదీస్తూనే వుంది. అయినా జగన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణలు ఏళ్లతరబడి జీడీ పాకాలుగా సాగుతూనే వున్నాయి తప్ప ముందుకు సాగడం లేదు. ఇంకా ఎన్నేళ్లకు తెములుతాయో అర్థం కావడం లేదు. మొత్తం జగన్‌పై సీబీఐ11, ఈడీ 7చొప్పున చార్జిషీట్లు నమోదయ్యాయి. 16 నెలలు జైలులో ఉండి బెయిల్‌పై బయటికొచ్చి పదేళ్ళకుపైగా రాచకార్యాలు వెలగపెట్టడం జగన్ నేరచరిత్ర కిరీటంలో కలికితురాయి. ఆ మధ్య జగన్‌పై సీబీఐ నమోదు చేసిన కేసులు ఇంతవరకు 3041సార్లు వాయిదా పడినట్లు ప్రస్తుత ఎమ్మెల్యే రఘురామరాజు న్యాయవ్యవస్థ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన సుప్రీంకోర్టు.. జగన్ అక్రమాస్తుల కేసుల్లో అలవిమాలిన ఆలస్యానికి కారణమేమిటంటూ సీబీఐని ప్రశ్నించింది. కానీ విచారణ మాత్రం వేగవంతం కాలేదు. న్యాయవ్యవస్థ కూడా ఆదేశించి చేతులు దులుపుకొంటున్నది తప్ప ఆదేశాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవడం లేదు. నేరారోపణలు రుజువైతే జగన్‌రెడ్డికి ఏడేళ్లనుంచి యావజ్జీవ జైలు విధించే అవకాశాలున్నాయి. అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన వ్యవస్థలు అడుగులకు మడుగులొత్తుతూ ఆర్థిక నేరగాళ్లకు వీరగంధాలు పూయడం ఇండియాలోనే సాధ్యం. వేల కోట్ల ప్రజాసంపదను దోపిడీ చేసిన జగన్‌రెడ్డి స్థానంలో మరో సామాన్యుడు ప్రజా సంపదను దోపిడీ చేసి వుంటే విచారణ ఇలానే చేసేవారా?

జగన్‌రెడ్డిది రాష్ట్రస్థాయిలోనే కాదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారిన అవినీతి చరిత్ర. 12 ఏళ్లుగా ఆయన బెయిలుపైనే ఉన్నారు తప్ప ఆయనపై కేసుల విచారణ ఒక్క అడుగూ ముందుకు పడటంలేదు. 2012 జనవరి 21న తొలి చార్జిషీటు దాఖలు చేసింది. అప్పటినుంచి ఇప్పటిదాకా ఏదీ కొలిక్కి రాలేదు. చార్జిషీట్లు, అఫిడవిట్లు, కౌంటర్ అఫిడవిట్లు, డిశ్చార్జి పిటిషన్లు, వాదనలు, ప్రతివాదనలు, వాయిదాలు, జగన్ అక్రమాస్తుల కేసులో పుష్కరకాలంగా సాగుతున్నదిదే. జగన్ అక్రమాస్తుల కేసుల్లో ఇప్పటిదాకా 39 క్వాష్ పిటిషన్లు, 95 డిశ్చార్జి పిటిషన్లు దాఖలైనట్లు, వీటిపై తీర్పులు ఇవ్వకముందే ఆరుగురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారని, న్యాయమూర్తి కూడా కనీసం రెండేళ్లు కాకముందే బదిలీ అయినట్లు సమాచారం. జగన్‌రెడ్డి అక్రమ కేసులో ఉన్న నిందితులంతా ఆర్థికంగా బలవంతులే. ఏదోక కారణంతో ఒకదాని తర్వాత మరొక పిటిషన్ దాఖలు చేస్తూ దేశంలో ఉన్న అత్యుత్తమ న్యాయవాదులను పెట్టి వాదనలను వినిపిస్తూ చట్టాలలోని లొసుగులను ఉపయోగించుకొని తప్పించుకొంటున్నారు. 2012-2013ల మధ్య సీబీఐ దాఖలు చేసిన ప్రతి కేసులో ఏ1గా జగన్, ఏ2గా విజయసాయిరెడ్డి ఉన్నారు. హెటెరో, అరబిందో ఫార్మా, రాంకీ, వాన్‌పిక్, దాల్మియా సిమెంట్స్, ఇండియా సిమెంట్స్, రఘురాం సిమెంట్స్, పెన్నా సిమెంట్స్, ఇందూ టెక్ జోన్, లేపాక్షి నాలెడ్జి హబ్, ఏపీ హౌసింగ్ ప్రాజెక్ట్ తదితర కంపెనీలపై అభియోగాలు నమోదయ్యాయి. జగన్ మీడియాతోపాటు, భారతీ సిమెంట్స్‌లోనూ పెద్దపెద్ద కంపెనీలు అత్యధిక ప్రీమియంతో వాటాలు కొన్నాయని సీబీఐ ఆధారాలు సేకరించింది. నిజానికి ఇవి 'క్విడ్ ప్రో కో'లో భాగంగా అందిన ముడుపులేనని, పెట్టుబడులు కావని ఆధారాలతో సహా సీబీఐ నిరూపించింది. పాదయాత్ర, రాజకీయ కార్యకలాపాలు, ఇతరత్రా రకరకాల కారణాలు, సాకులు చెబుతూ కోర్టులకు వ్యక్తిగత హాజరునుంచి మినహాయింపు పొందారు. సీఎం అయ్యాక తాను ప్రజాసేవలో నిరంతరం నిమగ్నమై ఉన్నానని, భారీ ఆర్థిక లోటుతో ఉన్న ఏపీని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని కోర్టుకు రాలేనని పిటిషన్లు వేశారు. కింది కోర్టు ఈ పిటిషన్ కూడా తిరస్కరించినప్పటికీ, హైకోర్టునుంచి అనుమతి తెచ్చుకొని 12 ఏళ్లుగా బెయిల్‌పై వున్నారు. ఇప్పుడు ఎన్నికల్లో ఓడిపోయి ప్రతిపక్షస్థానం కూడా లేకుండావున్నా కోర్టులు విచారణకు పిలవడం లేదు. ఇవేమీ విచారణలో అర్థం కావడం లేదంటున్నారు ప్రజలు.

పన్నెండేళ్లుగా కేవలం బెయిల్‌పైవున్న వ్యక్తి ఐదేళ్లుగా వాయిదాలకు కోర్టులకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతుంటే దర్యాప్తు సంస్థలు చోద్యం చూస్తున్నాయి. భారత రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు ఎదుర్కోనన్ని అవినీతి కేసులు ఎదుర్కొంటున్నది జగన్‌రెడ్డే. అవినీతి జరిగిందనడానికి టన్నుల కొద్ది పత్రాలు, సాక్ష్యాలువున్నా ఆ కేసులు ముందుకు సాగకుండా ఏళ్ల తరబడి ఎందుకు కొనసాగుతున్నాయి. దాదాపు రూ.43 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైనట్టు సీబీఐ తన ప్రాథమిక నివేదికలో నిగ్గు తేల్చింది. ఆ లూటీలో జగన్ చేసిన కుట్రల చిట్టా ఎంత పెద్దదో సీబీఐ వెలువరించిన 16 చార్జిషీట్లను పరిశీలిస్తే తెలుస్తుంది. అవినీతి కేసుల విచారణ కొన్నేళ్లు పట్టడంవల్ల సాక్షులను ప్రభావితం చేసి నిందితులు శిక్షలు పడకుండా తప్పించు కొంటున్నారు. జగన్ కేసుల విచారణ ఇంకేన్నేళ్లు కొనసాగిస్తారు అంటున్నారు ప్రజలు. చట్టంముందు అందరూ సమానులేనన్న సూక్తి జగన్ విషయంలో ఎందుకు అమలు కావడం లేదో న్యాయస్థానాలు సమాధానం చెప్పాలి. చట్టాలు జగన్‌రెడ్డి చుట్టాలుగా వ్యవహరిస్తున్నాయి. జగన్ ఆర్థిక నేరాల విచారణలో వ్యవస్థలు ఉదాసీనంగా వ్యవహరించడంలో ఆంతర్యమేమిటి? న్యాయస్థానాల ఆదేశాలతోనే జగన్ అవినీతిపై సీబీఐ విచారణచేసి రూ.43 వేల కోట్లు దోపిడీ చేసినట్లు ప్రాథమిక విచారణలో సీబీఐ నిగ్గు తేల్చింది. జగన్ అవినీతి కేసులుపై విచారణ జరుగుతున్న తీరుచూస్తే న్యాయవ్యవస్థ ఔన్నత్యం, విశ్వసనీయత మసక బారుతున్నాయి. వ్యక్తిగత లాభం కోసం ఉద్దేశపూర్వకంగా అవినీతికి పాల్పడిన ఆర్థిక నేరగాళ్లను కఠినంగా శిక్షించకపోతే మొత్తం సమాజమే అన్యాయమైపోతుందని సాక్షాత్తు సుప్రీంకోర్టే స్పష్టంచేసినా.. జగన్ కేసులు విచారణ ఏళ్లతరబడి జీడీపాకాలుగా సాగుతూనే వున్నాయి తప్ప ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా జగన్ కేసులు విచారణ వేగవంతం చేసి ఆయన అవినీతిని నిగ్గుతేల్చి న్యాయవ్యవస్థ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి.

- నీరుకొండ ప్రసాద్

---

## మానవ హక్కుల కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**అర్హులైన వారు డిసెంబర్ 11 లోపు పంపాలి**

**రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సురేష్‌కుమార్**

అమరావతి(చైతన్యరథం): కర్నూలులోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు చైర్మన్, ఇద్దరు సభ్యులు(జుడీషియల్, నాన్ జుడీషియల్) నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి (పొలిటికల్) ఎస్.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ మానవ హక్కుల కమిషన్ చట్టం 1993లోని సెక్షన్ 21లోని సబ్ సెక్షన్ 2 ప్రకారం కమిషన్ చైర్మన్‌గా దరఖాస్తు చేసుకునే వారు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా లేదా న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలని తెలిపారు. అలాగే మానవ హక్కుల కమిషన్ సభ్యులు(జుడీషియల్)గా దరఖాస్తు చేసే వారు హైకోర్టు న్యాయమూర్తిగా లేదా జిల్లా న్యాయమూర్తిగా కనీసం ఏడేళ్ల అనుభవం కలిగి ఉండాల్సి ఉంటుందని సూచించారు. నాన్ జుడీషియల్ సభ్యులుగా నియామకానికి మానవ హక్కులకు సంబంధించిన విషయాలలో పరిజ్ఞానం లేదా ఆచరణాత్మక అనుభవం కలిగి ఉండాల్సి ఉంటుందని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ చట్టం, 1993లోని సెక్షన్ 24 ప్రకారం రాష్ట్ర కమిషన్ చైర్మన్, సభ్యుల పదవీకాలం మూడు సంవత్సరాలు లేదా 70 సంవత్సరాల వయసు వచ్చే వరకు ఏది ముందుగా అయితే అంత వరకూ ఆ పదవిలో కొనసాగేందుకు అర్హులని తెలిపారు. పదవిని నిలిపివేసినప్పుడు, చైర్మన్ లేదా సభ్యుడు రాష్ట్ర ప్రభుత్వం లేదా భారత ప్రభుత్వ తదుపరి ఉద్యోగానికి అనర్హులని పేర్కొన్నారు.

### చైర్మన్, సభ్యులకు జీతభత్యాలు

G.O.Ms.No.51, GA (HRC)డిపార్టుమెంట్, 30.01.2008 నాటి ఉత్తర్వుల ప్రకారం చైర్మన్, సభ్యులకు జీతభత్యాలు ఉంటాయన్నారు. ఎప్పటికప్పుడు సవరించబడిన హైకోర్టు న్యాయమూర్తుల (సేవా నిబంధనలు) చట్టం, 1954 ప్రకారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీతం, అలవెన్సులకు సమానమైన జీతం, అలవెన్సులు చైర్మన్‌కు చెల్లించబడతాయన్నారు. ఇప్పటికే చైర్మన్ పొందుతున్న సర్వీసు పెన్షన్‌తో పాటు ఈ జీతం కూడా పొందేందుకు అర్హులన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి చెల్లిస్తున్న అలవెన్సులన్నింటిని పొందేందుకు చైర్మన్‌కు అర్హత ఉంటుందని వివరించారు. అదే విధంగా సభ్యులకు ఎప్పటికప్పుడు సవరించిన విధంగా హైకోర్టు న్యాయమూర్తుల (సేవా నిబంధనలు) చట్టం, 1954 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తికి చెల్లించే జీతం చెల్లించనున్నట్లు చెప్పారు. హైకోర్టు న్యాయమూర్తికి చెల్లించే అన్ని అలవెన్సులకు సభ్యులు అర్హులుగా పేర్కొన్నారు.

### డిసెంబరు 11లోపు దరఖాస్తులు పంపాలి

15.03.2024 నాటి మునుపటి నోటిఫికేషన్ ప్రకారం పైన పేర్కొన్న పోస్టులకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు కూడా ప్రస్తుత ఈ నోటిఫికేషన్ కింద మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల వ్యక్తులు వారి పుట్టిన తేదీ, అర్హతలు, పరిజ్ఞానం, మానవ హక్కుల విషయాలలో ఆచరణాత్మక అనుభవం మొదలైన వివరాలను తెల్ల కాగితంపై తెలియజేస్తూ వారి దరఖాస్తులను ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)(FAC, సాధారణ పరిపాలన (SC.II) విభాగం, 1వ బ్లాక్, A.P సెక్రటేరియట్, వెలగపూడి, అమరావతి-522238 అనే చిరునామాకు డిసెంబర్ 11వ తేదీ లోపు అందేలా పంపించాల్సి ఉంటుందని తెలిపారు.

---

## సునీల్ కుమార్ దేశం విడిచి వెళ్లకుండా చూడాలి

**- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు**



రేణిగుంట (చైతన్యరథం): తనను కస్టడీలో హింసించిన కేసులో సీఐడీ విచారణపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు సంతృప్తి వ్యక్తం చేశారు. రేణిగుంట విమానాశ్రయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. సీఐడీ విచారణ పారదర్శకంగా సాగుతోందనిచెప్పారు. తనపై దాడి చేసిన అధికారులు అరెస్టయ్యారన్నారు. త్వరలో మరికొందరు అరెస్టవుతారని పేర్కొన్నారు. విజయ్ పాల్ నన్ను అక్రమంగా అరెస్టు చేసి దురుసుగా ప్రవర్తించారు. విచారణలో వాస్తవాలు బయటపడుతున్నాయి. అప్పటి సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ తన ప్రైవేటు సిబ్బందితో నాపై దాడి చేయించారు. త్వరలో ఆ వివరాలు కూడా బయటకొస్తాయి. సునీల్ కుమార్ రాష్ట్రం, దేశం విడిచిపోకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రఘురామ కృష్ణ రాజు విజ్ఞప్తి చేశారు.

## తిరుమలలో మెరుగుపడిన అన్నప్రసాద నాణ్యత

**- మండలి విప్ చిరంజీవిరావు సంతృప్తి**

తిరుమల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ శాసనమండలి విప్‌గా నియమితులైన తరువాత ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు సతీసమేతంగా తొలిసారి గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సతీమణి నివేదితతో కలిసి తిరమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రాన్ని సందర్శించారు. భక్తులకు అన్నదాన వితరణ గావించి, అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నప్రసాద నాణ్యత మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు.



# అన్నదాతలూ.. ఆందోళన వద్దు

- రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- ధాన్యం మొత్తం మిల్లులకు తరలిస్తాం
- 24 శాతం తేమ ఉన్నా కొనుగోలు చేయాలని ఆదేశించాం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా
- క్షేత్రస్థాయి పర్యటనలో రైతులకు ధైర్యం చెప్పిన మంత్రి





గుడివాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఆందోళన అవసరం లేదని, రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. వర్షం హెచ్చరికల నేపథ్యంలో గురువారం కృష్ణా జిల్లా పామర్రు, గుడివాడ నియోజకవర్గాల్లో మంత్రి నాదెండ్ల పర్యటించి రైతులకు ధైర్యం చెప్పారు.పలు గ్రామాల్లో రోడ్లపై ఆరబోసిన ధాన్యపురాసులను పరిశీలించారు.నేరుగా రైతులతో మాట్లాడి..వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలపై అధికారులతో అక్కడే మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తామన్నారు. అన్నదాతలు తొందరపడి తక్కువ రేటుకు అమ్మవద్దని.. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే విక్రయించాలని కోరారు.

అనంతరం గుడివాడలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ జరుగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. శుక్రవారం సాయంత్రంలోపు ఉమ్మడి జిల్లాలో ధాన్యం తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాతావరణ మార్పులతో 40 రోజులపాటు జరగాల్సిన ప్రక్రియ... నాలుగు రోజుల్లో చేయాల్సి వస్తోందన్నారు. రైతులకు మద్దతుగా.. అధికార యంత్రాంగమంతా రాత్రింబవళ్లూ శ్రమిస్తోందని తెలిపారు. వాతావరణ మార్పులతో రైతులకు మేలు చేకూర్చేలా.. ధాన్యం విక్రయాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. 24 తేమ శాతం ఉన్న ధాన్యం కూడా కొనుగోలు చేసేలా మిల్లర్లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ధాన్యం విక్రయాలపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రైతులకు నమ్మకం కలిగించేలా.. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 గంటల్లో రైతుల ఖాతల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ ఇబ్బందులు తలెత్తకుండా బకాయి నిధులు విడుదల చేశామన్నారు. కొత్త ఆలోచనతో 1:2 నిష్పత్తిలో రైతులకు బ్యాంక్ గ్యారంటీ వెసులుబాటు కల్పించామని తెలిపారు. రైతు సహాయ కేంద్రాలను సంప్రదిస్తే కళ్లాల వద్దకే గోనె సంచులు.. రవాణా వాహనాలను పంపించేలా ఏర్పాటు చేశామన్నారు. దళారులను ప్రోత్సహించవద్దని ప్రభుత్వం ద్వారానే రైతాంగానికి కనీసం మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.

## సోషల్ మీడియా సైకోల అరెస్టులో తప్పేముంది?

- విజయబాబుపై హైకోర్టు ఆగ్రహం
- పిటిషన్ కొట్టివేత, రూ. 50 వేల జరిమానా
- రాజకీయ దురుద్దేశంతో పిటిషన్ వేశారని మండిపాటు
- ఇష్టానుసారం అసభ్య పోస్టులు కుదరవని స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు, పాత్రికేయుడు పోలా విజయబాబుపై ఏపీ హైకోర్టు గురువారం ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ ఉద్దేశంతో పిటిషన్ వేశారన్న ధర్మాసనం.. పిటిషన్‌ను డిస్మిస్ చేయటమే కాకుండా విజయబాబుకు రూ.50వేల జరిమానా కూడా విధించింది. నెల రోజుల్లో లీగల్ సర్వీస్ అథారిటీలో రూ.50వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంధులు, బధిరుల సంక్షేమం కోసం ఈ మొత్తాన్ని వినియోగించాలని ఆదేశించింది.

సోషల్ మీడియాలో అసభ్యకరంగా తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలువురు హైకోర్టును ఆశ్రయించారు. తప్పుడు పోస్టులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకోకుండా తాము ఆదేశించలేమని హైకోర్టు పలువురు పిటిషనర్లకు సూచించింది. అయినప్పటికీ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారంటూ విజయ్‌బాబు.. హై కోర్టును ఆశ్రయించారు.

ఈ పిటిషన్ విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమం వేదికగా కుటుంబసభ్యులను దూషిస్తూ, అసభ్యకర పోస్టులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని.. వారిని పోలీసులు అరెస్ట్ చేసి చట్టం ముందు నిలబెడితే తప్పెలా అవుతుందని తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. ఒకే ఉద్దేశంతో వందల మంది అభ్యంతరకర పోస్టులు పెడుతుంటే.. వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవద్దాన్ని ఎలా ప్రశ్నిస్తారని నిలదీసింది. ఒకే పద్ధతిలో కేసులు పెడుతోంది పోలీసులు కాదని, సోషల్ మీడియాలోనే ఒకే విధానంలో పథకం ప్రకారం దురుద్దేశంతో పోస్టులు పెడుతున్నారని వ్యాఖ్యానించింది. సోషల్ మీడియా వేదికలను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకుంటామంటే చట్టం ఒప్పుకోదని, న్యాయపరంగా ఇది నేరం అవుతుందని హైకోర్టు హెచ్చరించింది.



ఈ పిటిషన్ ద్వారా ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉద్దేశాలను విస్మరించారని వ్యాఖ్యానించింది. అసలు తమ హక్కులు తెలియకుండా సోషల్ మీడియాలో పోస్టులు ఎలా పెడతారని ప్రశ్నించింది. సోషల్ మీడియా పోస్టులు పెట్టేవారు ఖరీదైన ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు వాడుతున్నారని పేర్కొంది. ఇలాంటి వారి తరఫున పిల్ వేయాల్సిన అవసరమేమిటని ప్రశ్నించింది. సమాజంలో తమ బాధను చెప్పుకోలేని వారి కోసం వేయాల్సిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని రాజకీయ దురుద్దేశంతో వేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. కిరాయి మూకలుగా పని చేస్తూ సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిని శిక్షించాల్సిందేనని తేల్చి చెప్పింది.

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది, వైసీపీ హయాంలో అడ్వొకేట్ జనరల్‌గా పనిచేసిన ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపించారు. గతంలో జర్నలిస్టుగా పనిచేసిన విజయబాబు వైసీపీ హయాంలో అధికార భాషాసంఘం అధ్యక్షుడిగా, సమాచార హక్కు కమిషనర్‌గా పనిచేశారు. టీవీల్లో తరచూ వైసీపీ తరఫున చర్చల్లో పాల్గొంటూ ఆ పార్టీ తప్పుడు విధానాలను సైతం అడ్డగోలుగా సమర్థిస్తూ మాట్లాడుతుంటారు.

## జగన్ చెప్పినవన్నీ అబద్ధాలే

- కాదని నిరూపిస్తే బహిరంగ క్షమాపణ
- మంత్రి సత్యకుమార్ సవాల్



అమరావతి (చైతన్యరథం): వైఎస్ జగన్ ప్రెస్‌మీట్‌లో పచ్చి అబద్ధాలు చెప్పారని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో అధికారం లేదన్న నిరాశ ఆయనలో స్పష్టంగా కనిపించిందంటూ ఎక్స్ వేదికగా మంత్రి సత్యకుమార్ స్పందించారు. ఆరోగ్య రంగంలో 52 వేల మందిని రిక్రూట్ చేశామని జగన్ పచ్చి అబద్ధం చెప్పారు. ఇది నిజమని నిరూపిస్తే జగన్‌కు బహిరంగ క్షమాపణలు చెబుతానని మంత్రి సవాల్ విసిరారు. అదే విధంగా వైసీపీ హయాంలో సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత 4 శాతం మాత్రమేనని జగన్ అనడం హాస్యాస్పదం. ఇది ఆయన హయాం నుంచీ ఈ కొరత 59 శాతంగా ఉంది. తనను ఓడించినందుకు ప్రజలను నిందించడం జగన్ ఇప్పటికీ మానుకోలేదు. ఓడిపోయిన వ్యక్తి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఇచ్చిన తీర్పును నిందించడం ఏమిటని మంత్రి సత్యకుమార్ ప్రశ్నించారు.

## వైసీపీ హయాంలో 'టిడ్కో' అక్రమాలపై విచారణకు కమిటీ నియామకం

- నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లలో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం గురువారం విచారణ కమిటీని నియమించింది. ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించి 2019-24 మధ్య టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల జాబితా మార్పివేత ఆరోపణలపై విచారణ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. 2017-19లో ఎంపిక చేసిన లబ్ధిదారులను మార్చేసి 2019-24లో కొత్తవారిని జాబితాలో చేర్చటంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ కింద లబ్ధిదారుల డీడీలను బ్యాంకుల్లో సమర్పించకపోవటంపై కూడా విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2019-24లో టిడ్కో ఇళ్ల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయిస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అసెంబ్లీలోనూ ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే పురపాలక పట్టణాభివృద్ధిశాఖ డైరెక్టర్, మెప్మా మిషన్ డైరెక్టర్, ఏపీ టిడ్కో ఎండీల ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నెలరోజుల్లోగా ఈ వ్యవహారాలపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కమిటీని ఆదేశించింది.

## అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

కడప (చైతన్యరథం): వైసీపీ నేత, కడప లోక్‌సభ సభ్యుడు అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కడప జిల్లా కోర్టు గురువారం కొట్టివేసింది. అసభ్య పోస్టుల వ్యవహారంలో అరెస్టయిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు పోలీసులు రాఘవరెడ్డిపై కేసు నమోదు చేయటంతో గత పదహారు రోజులుగా రాఘవరెడ్డి పరారీలో ఉన్నాడు. దీంతో అరెస్ట్ భయంతో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. వైఎస్ జగన్ తల్లి విజయమ్మ, చెల్లెళ్లు వైఎస్ షర్మిల, సునీతపై వర్రా రవీందర్ రెడ్డితో రాఘవరెడ్డి అసభ్యకర పోస్టులు పెట్టించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.

## కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం

- రేపు తమిళనాడులో తీరం దాటే అవకాశం - దక్షిణకోస్తాకు వర్షసూచన



అమరావతి (చైతన్యరథం): నైరుతి బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండం స్థిరంగా కొనసాగుతోంది. గురువారం సాయంత్రానికి ట్రింకోమలీకి 100 కిలోమీటర్లు, నాగపట్నానికి 320, పుదుచ్చేరికి 410, చెన్నైకి 490 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రానున్న 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత, ఇది ఉత్తర-వాయువ్య దిశగా పయనించనుంది. ఈ నెల 30వ తేదీ శనివారం ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వెంట కారైకాల్-మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉంది.

దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు దక్షిణ కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాయలసీమలో శుక్ర, శనివారాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణకోస్తా తీరం వెంట గంటకు 35-45 కిలోమీటర్ల వేగంతో.. గరిష్ఠంగా 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# కిడారి శ్రావణ్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్... వెల్లువెత్తిన వినతులు

## పరిశీలించి పరిష్కరిస్తామని హామీ



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయం ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా సుమారుగా 45 దరఖాస్తులు వచ్చాయి ఈ సందర్భంగా ప్రజలు ఉద్యోగుల సమస్యలను వినతులను స్వయానా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీసుకున్న అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ లో ముంచంగిపుట్టు మండలం చిన్నకూచింత గ్రామనికి చెందిన చిరంజీవి కుమారుడి అంగవైకల్యం ఉనప్పటికి 6000 రూపాయలు వస్తుందని 15000 రూపాయలు వచ్చేలా చూడాలని కోరారు అలాగే గురుకుల విద్యాలలో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ చేసి పనికి తగ్గ వేతనం చెల్లించాలని అదే విధంగా కాశీపట్నం జీసీసీ రిటైర్డ్ ఉద్యోగి రిటైర్డ్ అయి ఇన్ని రోజులు అయిన సంబదించిన బెనిఫిట్స్ ఇంకా రాలేదని బెనిఫిట్స్ వచ్చేలా చూడాలని అన్నారు అలాగే జీసీసీ డి.ఆర్ డిపో డీలర్స్ వేతనం పెంచాలని, భాష వాలంటీర్‌లకు సిఆర్‌టీగా మార్చాలని అదే విధంగా అనేక చోట్ల డి.ఆర్ డిపోలు మరమ్మత్తులు చేయాలనీ కొన్ని చోట్లా పడిపోయి ఉన్నాయని వినతి పత్రాలు అందించారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పందిస్తూ సమస్యలను సంబంధిత అధికారులకు పంపించి సమస్యలను పరిష్కరించేలా చూస్తానని ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సిర్గం కాంతమ్మ, మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, టీడీపీ నాయకులు కర్ల అప్పిబాబు, మాంధ్యగురు స్వామి,గుజ్జెలి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నను కలవరపెడుతున్న వాయిగుండం

నరసన్నపేట (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం శ్రీలంక తీరాన్ని తాకి వాయువ్య దిశగా పయనిస్తూ రాష్ట్రంపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నెల 30 నాటికి జిల్లాలో కొన్నిచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. ఈనేపథ్యంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుపాను ప్రభావం బుధవారం నుంచే కనిపించింది.. వాతావరణంలో మార్పులు సంభవించాయి. ఆకాశం మేఘావృతమై బలమైన గాలులు వీస్తున్నాయి. దీంతో కోత దశలో ఉన్న కంకులు నేలవారుతున్నాయి. ఇప్పటికే పనలను రైతులు కుప్పలుగా పెడుతున్నారు. చేతికొచ్చిన ధాన్యాన్ని బస్తాలకు ఎత్తి భద్రపరిచే చర్యలు చేపట్టారు. నరసన్నపేట, జలుమూరు, పాతపట్నం, కొత్తూరు, సారవకోట, పోలాకి, నందిగాం మండలాలతో పాటు ఇచ్ఛాపురం, ఆమదాలవలస నియోజకవర్గాల పరిధిలో అధికశాతం కోతలు పూర్తయ్యాయి. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సైతం క్షేత్రస్థాయిలో రైతులను అప్రమత్తం చేస్తున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

పాతపట్నం (చైతన్యరథం): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కొరసవాడ, మర్రిపాడు-సి, హిరమండలం, రావిచెంద్రి, మెట్టూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఎటువంటి తప్పిదాలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. దళారులను ఆశ్రయిం చకుండా రైతు సేవా కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మంచి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లగా వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, జేడీఏ త్రినాధస్వామి, ఏడీఏలు మధుబాబు, రాజగోపాలరావు, జడ్పీటీసీ బుచ్చిబాబు, చేనేత నాయ కుడు మంచు కృష్ణారావు, టీడీపీ మండలాల నాయ కులు పైల బాబ్జీ, మద్దు రామారావు, ఎస్. మోహన రావు, సర్పంచ్ రవ్వల అనూరాధ, గణపతిరావు, ఎస్.తేజేశ్వర రావు, వి.ఆనందరావు, ఎం.మనోహర్ నాయుడు, కె.చిరంజీవి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏఓలు పాల్గొన్నారు.





పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలంలో చేపట్టిన మినీ గోకులం షెడ్‌కు టీడీపీ నేత గిడ్డి ఈశ్వరీ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం (చైతన్యరథం): డిసెంబర్ నెల 8న జరుగనున్న సాగునీటి వినియోగదారుల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని జలవనరుల శాఖ ఏఈడీఈ రమణ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. 2022 వరకు నీటితీరువా కట్టినవారు నామపత్రాలు దాఖలు చేయడానికి అర్హులని తెలిపారు. ఎన్నికల సమయం లో ఓటర్లకు గుర్తింపు కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. వెంకటరమణ, ఎమ్‌బివోఆర్. ఆనందరావు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తోయక జగదీశ్వరి



పార్వతీపురం మన్యం జిల్లా (చైతన్యరథం): కొమరాడ మండలం, గుణానపురము గ్రామ పంచాయితీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. రైతులందరూ ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరాడ మండల టీడీపీ కన్వీనర్, రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శేఖర్ పాత్రుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గులిపల్లి సుదర్శనరావు, అరుకు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులునంగిరెడ్డి మధు సూదనరావు, సీనియర్ నాయకులు పొట్నూరు వెంకటనాయుడు, అరకు టీడీపీ రైతు విభాగం అధ్యక్షులు వెంకటనాయుడు, అరకు సెల్ జనరల్ సెక్రటరీ తమ్మయ్య, టీడీపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు హరి ప్రసాద్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తెంటు శ్రీకర్, మారిశెర్ల సింహాచలంనాయుడు, బురిడీ వేణుగోపాల్, ముప్పాన రాము, పల్ల పాపి నాయుడు, రౌతు పాపి నాయుడు, ముంజి శ్రీను, రౌతు కాశీ నాయుడు, గొట్టాపు త్రినాధ రావు, ఎంపీటీసీ అధికారి సంతోషి, గంట వెంకట నాయుడు, సర్పంచ్‌లు, మజ్జి సుజాత, గొర్లె లక్ష్మణావు, గాజుల శ్రీనివాసరావు, అధికారి వేణు, హిమరకబలరాం ఎంపీడీఓ, తహసీల్దార్, ఉపాధి హామీ ప్రోగ్రాం అధికారి, వెలుగు, ఏపీఎం, వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో సమస్యకు పరిష్కారం



విశాఖపట్నం (చైతన్యరథం): కైలాసగిరి కొండ దిగువన ఉన్న వీఎంసీకి చెందిన వాకింగ్ ట్రాక్‌ను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ ఎం.వి ప్రణవ్‌గోపాల్ పరిశీలించారు. గత బుధవారం ఉదయం వాకింగ్ ట్రాక్‌ను సందర్శించి పలువురు వాకర్స్‌తో ముచ్చటించారు. అక్కడ కల్పించాల్సిన సదుపాయాలేంటి అనే విషయంపై ఆరా తీశారు. వాకింగ్ ట్రాకింగ్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. 24 గంటల్లోనే మున్సిపల్ సిబ్బంది వాకింగ్ ట్రాక్‌ను పూర్తిగా శుభ్రం చేసి తీర్చిదిద్దారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజా సమస్యలు పరిష్కారమే పరమావధిగా పని చేస్తోందని ప్రణవ్ గోపాల్, వెలగపూడి రామకృష్ణబాబు స్పష్టం చేశారు. సమస్యలు తెలుసుకున్న 24 గంటల్లోనే వాటిని పరిష్కరించి, వాకింగ్ పార్క్‌లో ఆహ్లాద వాతావరణాన్ని అందించిన వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ ప్రణవ్ గోపాల్‌కు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బుడా అధ్యక్షుడిగా తెంటు బాధ్యతల స్వీకరణ

బొబ్బిలి పట్టణ అభివృద్ధి అథారిటీ (బుడా) అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, అభిమానుల కేరింతల మధ్య ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే బేబినాయనతో సహా కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామ్మల్లిక్ నాయుడు తదితరులు హాజరై అభినందించారు.

# మాజీమంత్రి ధర్మాన కృష్ణదాస్ మాజీ పీఏ ఇంట్లో ఏసీబీ సోదాలు



శ్రీకాకుళం (చైతన్యరథం): వైసీపీ నేత, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాజీ పీఏ మురళి నివాసాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వైసీపీ హయాంలో కృష్ణదాస్ వద్ద ప్రభుత్వ పీఏగా మురళి పనిచేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు సోదాలు చేపట్టారు. కోటబొమ్మాళి మండలం దంత గ్రామంతో పాటు, లింగంనాయుడిపేటలోని ఆయన నివాసాల్లో తనిఖీలు చేశారు. మురళి పనిచేస్తున్న బుడితి సీహెచ్సీలో పలు పత్రాలు పరిశీలించారు. విశాఖపట్నంలోని ఆటోనగర్‌లోనూ సోదాలు చేశారు.

# అణగారినవర్గాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే

- నివాళులర్పించిన టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు (చైతన్యరథం): అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది, కూటమి నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎంపీ కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలే ద్వారా భారత దేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని ఎంపీ తెలిపారు. సాంఘిక సంస్కరణ ఉద్యమం ద్వారా మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వీర్ల ప్రతాప్, కాట్రు బాలకృష్ణ, మాగంటి హేమసుందర్, ఎంపీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల మార్గదర్శి మహాత్మా పూలే

- నివాళులర్పించిన టీడీపీ అధికార ప్రతినిధి చంద్రశేఖర



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): బలహీనవర్గాల మార్గదర్శి మహాత్మాపూలే అని టీడీపీ అధికార ప్రతినిధి దాసరి చంద్రశేఖర వ్యాఖ్యానించారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బీసీ నాయకుడు తూటికుంట దుర్గారావు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను జంగారెడ్డిగూడెంలోని బస్టాండ్ వద్ద ఉన్న పూలే విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పూలే బలహీనవర్గాలు అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, చదువు విలువ అందరికి తెలియజేయడంతో పాటు తన భార్యను మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఈ దేశానికి సేవలు అందించారని అన్నారు. కృష్ణ బలిజ సాధికార రాష్ట్ర డైరెక్టర్ చేను ప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు బీసీల అభ్యున్నతికి నాడు పూలే వేసిన మార్గం అని ఆయన ఎన్నటికీ ఆదర్శనీయులని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధానకార్యదర్శి తూటికుంట రాము, పట్టణ టీఎన్టీయూసీ అధ్యక్షుడు కొంచాడ ఉమా ప్రసాద్, మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు, పాలూరి లక్ష్మణరావు, యువనాయకులు వీరమళ్ల పోసుబాబు, ప్రసాద్, బుడిగిన అయ్యప్ప కాగితాల పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాల్తేరు డివిజన్‌ను కొనసాగించండి

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ కేంద్రంగా ఏర్పాటవుతున్న దక్షిణ కోస్తా రైల్వేజోన్లో వాల్తేరు డివిజన్ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విశాఖ ఎంపీ శ్రీభరత్ కోరారు. ఈ మేరకు ఢిల్లీలో రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ను కలిసి వినతిపత్రం అందజేశారు. జోన్ నుంచి వాల్తేరు డివిజన్ ను విడగొట్టే నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరారు. తాత్కాలిక వసతులతో జోన్ కార్యకలాపాలను వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విశాఖ-బెంగళూరు మధ్య ప్రతిరోజు రైలు నడపాలన్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో నడుస్తున్న ప్రత్యేక రైళ్లకు ప్రయాణికుల నుంచి వస్తున్న స్పందనను దృష్టిలో ఉంచుకుని శాశ్వత రైలును అందుబాటులోకి తేవాలన్నారు. విశాఖ- తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్ప్రెస్ను ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. దువ్వాడ రైల్వేస్టేషన్లో వందేభారత్ రైళ్లకు అదనపు స్టాప్ను కల్పించాలని కోరారు. వినతులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని కేంద్రం మంత్రి హామీ ఇచ్చారని ఎంపీ శ్రీభరత్ తెలిపారు.



# మాట ఇచ్చాం... నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- 49వ డివిజన్‌లో బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం ఎన్నికల సందర్భంగా 49వ డివిజన్ ప్రజలకు ఇచ్చిన మాటను తాము నిలబెట్టుకున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 49వ డివిజన్ సుబ్బారావు నగర్లో బాబు జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీఎన్టియూసి జిల్లా మాజీ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్, జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై శ్రీను, జిల్లా కార్యదర్శి జామి సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొమ్ములదత్తు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, స్థానిక టీడీపీ నాయకులు దుత్తరపు గంగాధర్ తదితరులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తమ సొంత ఖర్చులతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని... ఇచ్చిన మాట మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పూనుకున్నామన్నారు. అంతే కాకుండా సుబ్బారావునగర్‌లో ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చారు. అనంతరం స్థానికులు పలువురు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడే నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం ఆదిరెడ్డి కుటుంబం మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

చినగంజాం (చైతన్యరథం): సిమెంట్ రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతాప్రమాణాలను పాటించాలని పంచాయతీరాజ్ ఏఈ డి.దాసు అన్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని అంబేడ్కర్‌నగర్, సోపిరాల గ్రామాల్లో నూతనంగా నిర్మించే సిమెంట్ రోడ్లకు బుధవారం పూజా కార్యక్రమాలను నిర్వహించి, పనులను ప్రారంభించారు. సోపిరాల గ్రామంలో రూ.26.50 లక్షలతో, అంబేద్కర్‌నగర్‌లో రూ.10లక్షలతో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నట్లు ఏఈ తెలిపారు. వంద శాతం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రోడ్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో చినగంజాం గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావు, టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెరుకూరి రాఘవయ్య, నాయకులు సందు శ్రీనివాసరావు, పర్వతరెడ్డి పార్థసారిధి, ఏసోబు, గుత్తేదారుడు ధర్మవరపు ఏసునారాయణ పాల్గొన్నారు.



# పేదల ఇళ్ల పేరుతో వైసీపీ భూ దందా



భీమవరం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ అక్రమాలను వెలికి తీస్తున్నారు. ప్రధానంగా జగనన్న కాలనీల పేరుతో సేకరించిన భూముల్లో భారీ అవకతవకలు చోటు చేసుకున్నాయి. పెద్ద మొత్తంలో చేతులు మారాయి. మార్కెట్ ధర కంటే అధికంగా సొమ్ములు చెల్లించి అప్పట్లో భూములను కొనుగోలు చేశారు. వైసీపీ నేతలు భారీగా లబ్ధి పొందారన్న విమర్శలు వెల్లువెత్తాయి. అప్పటికే అవినీతి నీడ వెంటాడుతూనే ఉన్నది. భీమవరం నియోజకవర్గంలోనూ భూముల కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్ళాయి. ముఖ్యంగా ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్‌కు భీమవరంకు చెందిన కొందరు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పేదలకు ఇళ్ళ పట్టాల పంపిణీ కోసం సేకరించిన భూమిలో దాదాపు రూ.50 కోట్ల మేర చేతులు మారాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పవన్‌కల్యాణ్ స్పందించారు. మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫలితంగా రెవెన్యూ శాఖ వైసీపీ హయాంలో సేకరించిన భూముల వివరాలు సేకరించింది. వాస్తవానికి భీమవరంలో మాత్రమే కాదు. జిల్లావ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో భూ దందా నడిచింది.

# సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు : బీసీ జనార్థన్ రెడ్డి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్ల ఏర్పాటుకు పూర్తి సన్నాహాలు చేస్తున్నామని రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్ అండ్ బీ డిపార్ట్?మెంట్? నిర్వీర్యం కావడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లు బాగుపరచడానికి 861 కోట్ల రూపాయలు విడుదల చేశారని తెలిపారు. ఆ పనులు రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా జరుగు తున్నాయని గర్వంగా చెప్పగలమని మంత్రి అన్నారు. జీవో 53, జీవో 349 ప్రకారం కడప జిల్లాలో మొదటి దశ పనులకు 33.58 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ రహదారుల పనులు కూడా మొదలుపెట్టి కన్వర్షన్ కింద తీసుకు రావడం జరిగిందని వెల్లడించారు. గతంలో స్టేట్ హైవే, నాబార్డ్, ఎన్డీబీ క్రింద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదు, దాంతో వారు పనులు చేయలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు బిల్లును చెల్లించకపోవడంతో వారు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ఇప్పుడు ఎన్డీబీకి రూ.240 కోట్లు చెల్లించగా, రూ.5 వేల కోట్ల పనులు మొదలు పెట్టారని మంత్రి తెలిపారు. అలానే రోడ్లు సరిగా లేకపోవడం వల్లనే పరిశ్రమలు తరలిపోవడం, టూరిజం దెవలప్ కాకపోవడం జరిగిందని ఆరోపించారు. రాష్ట్రంలో సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను చూడాలన్నదే కూటమి ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు ప్రతి మూడు రోజులకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు.



# మంగళగిరిలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

◆ అందే సరోజినికి రూ.5 లక్షల 50 వేల ఎల్వోసీ చెక్కును అందజేసిన టీడీపీ నేతలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణంలోని కుప్పురావు కాలనీకి చెందిన అందే సరోజిని అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించారు. ఆమెకు మణిపాల్ హాస్పటల్‌లో చికిత్స నిమిత్తం రూ. 5 లక్షల 50 వేలు ఎల్వోసీ చెక్కును బాధిత కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా గురువారం అందజేయించారు. అలాగే ఇటీవల వివిధ ఆసుపత్రుల నందు వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు అందజేశారు. 22వ వార్డుకు చెందిన సాయన రాజశ్రీ కుమార్తె నమస్వీకి రూ 1,05,917/- వేలు, 24వ వార్డుకు చెందిన మంద్రు సామ్రాజ్యంకు 1,08,600/- వేలు చెక్కులు మంజూరు కాగా టీడీపీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారంతా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య మాట్లాడుతూ ప్రాణాపాయస్థితిలో ఉన్న ప్రతీఒక్కరికీ సీఎం సహాయనిధి ఆపన్నహస్తంలా ఉపయోగపడుతుందన్నార. గత ప్రభుత్వ హయంలో జగన్ సీఎం సహాయనిధి ఊసే ఎత్తలేదన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మందికి సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నాయి బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషయ్య, 22వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు కాశిన కొండలరావు, బలభద్ర రమేష్, 24వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు గంజి చంద్రశేఖర్, ఆకునూరు ఉమమహేశ్వరరావు, 19వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు చెల్లారి వీరవెంకట సత్యనారాయణ, తాడిచర్ల వీరన్న, ఎల్.ఎన్ గోల్డ్ స్మిత్ అధ్యక్షులు గుంటి నాగరాజు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబీ రాణి, పట్టణ బిసి సెల్ కార్యదర్శి వడిశా నరేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బట్టు శివానందశాస్త్రీ, కోసూరి రాజా, ఆకురాతి నాగేంద్రం, మంద్రు రాము, మునగాల శ్రీనివాస్, చేరుపల్లి లక్ష్మి, దామర్ల చంద్రం, వెలుగోటి అన్నపూర్ణమ్మ, ఆకురాతి జయలక్ష్మి, తుమ్మా రంగా తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ కేనియన్ తరహాలో గండికోట అభివృద్ధి : పెమ్మసాని

◆గండికోట అభివృద్ధి నిమిత్తం కేంద్ర టూరిజం శాఖకు పెమ్మసాని లేఖ

◆రూ.77.91 కోట్లను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం



అమరావతి /ఢిల్లీ (చైతన్యరథం): "అమెరికాలోని గ్రాండ్ క్యానియన్ తరహాలో భారతదేశంలోని గండికోటను అభివృద్ధి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుండటం ఆనందంగా ఉంది."అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని సమాచార భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గండికోట అభివృద్ధికి రూ.77.91 కోట్ల నిధులను కేటాయించినందుకు కేంద్ర మంత్రిత్వ శాఖకు అయిన ధన్యవాదాలు తెలియజేశారు. చరిత్రాత్మక గండికోట వైభవాన్ని పునరుద్ధరిస్తూ, ఆ కోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే దృక్పథంతో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీసుకున్న చొరవ ఫలించింది. పెమ్మసాని ప్రయత్నానికి స్పందిస్తూ గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూ.77.91 కోట్లను గురువారం మంజూరు చేసింది. గండికోట ప్రాభవం, ప్రాశస్త్యం భవిష్యత్ తరాలకు కూడా తెలియజేసేలా అభివృద్ధి చేయించేందుకు పెమ్మసాని గారు నడుం బిగించారు. అందుకు గాను నిధులను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు పెమ్మసాని గారు గడిచిన నవంబర్ 4న లేఖ రాశారు. అనంతరం కేంద్ర మంత్రిత్వ శాఖతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ నిధుల మంజూరుకు కృషి చేశారు. ఈ క్రమంలో స్పందించిన కేంద్ర మంత్రిత్వ శాఖ రాష్ట్రంలో పలు ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని తీసుకున్న నిర్ణయాలలో గండికోటకు కూడా ప్రముఖ స్థానం కల్పించింది. అందులో భాగంగా గండికోట అభివృద్ధితో పాటు పరిసర నదీ పరివాహక ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా అందుబాటులోకి తెచ్చేందుకు గాను నిధులను కేటాయించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ స్పందనకు పెమ్మసాని కృతజ్ఞతలు తెలియజేశారు.

# అరాచకశక్తుల పీచమణచాలి : సయ్యద్ రఫీ



అమరావతి (చైతన్యరథం): జగన్ జమానాలో ఐదు ఏళ్లు అరాచకం రాజ్యమేలిందని, తెలుగుదేశంపార్టీ కేంద్రకార్యాలయంపై దాడి, చంద్రబాబు ఇంటిపై దాడి... ఎంపీ రఘురామకృష్ణంరాజుపై పోలీసుల చేసిన హత్యాప్రయత్నం ఇలా ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేశారని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో అధికారమే పరమావధిగా విచ్చలవిడిగా చేలరేగిపోయిన అరాచకశక్తుల పీచమణచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో రఫీ మాట్లాడుతూ... నాటి వైసీపీ పాలనలో రాజకీయ నాయకుల మోచేతి నీళ్లు తాగిన కొంతమంది అధికారులు ఇప్పుడు జైలుకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఐదు నెలలు గడిచినప్పటికి ఇంకా కొంతమంది అధికారులు వైసీపీ నాయకులకు తొత్తులు వ్యవహరిస్తున్నారని నాటి విధ్వంసకరణ నిర్ణయాలపై జరుగుతున్న విచారణకు సహకరించకపోవడం దారుణమన్నారు. నాకు తెలియదు, గుర్తులేదు, మర్చిపోయాను అనే పదాలు కామన్‌గా చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి నుంచి వాస్తవాలు రప్పించాలంటే నార్కోఎనాలసిస్, లైవ్‌డిటక్టర్‌తో విచారణ జరిపించాలని కోరారు. గతంలో కే.జి.బాలక్రిషన్ అనే చీఫ్ జస్టిస్ లైవ్ డిటక్టర్, నార్కో ఎనాలస్ పరీక్షలు చేయవద్దని ఆదేశాలు జారీచేశాడు. ఈ తీర్పుతో కీలకమైన విచారణలో నిందుతుల నుండి నిజాలు చెప్పించటం పోలీసులకు కష్టతరంగా మారింది... దోషులు దర్జాగా శిక్షలనుంచి తప్పించుకుంటున్నారు. సామాన్యులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించే పోలీసులు... ప్రత్యేక కేసులో అలాంటి పనులు చేయలేరు కాబట్టి నిజాలు రాబట్టడం కోసం లైవ్ డిటక్టర్‌ను ఉపయోగించాలన్నారు. కలకత్తాలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనలో దోషులు తప్పించుకునేందుకు వీలులేకుండా అక్కడి ప్రభుత్వం కోర్టు నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకుని కేసును విచారించిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం సైతం అదే తరహాలో హైకోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకుని రఘురామకృష్ణంరాజుని కస్టోడియల్ టార్చర్ చేసిన సంఘటనలోని నిందితులపై నార్కోఅనాలసిస్, లైవ్ డిటక్టర్ పరీక్షలు నిర్వహించాలన్నారు. అధికారమదంతో నాడు అరాచక శక్తులుగా ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై సైతం ఇటువంటి పరీక్షలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా అవసరమైన ప్రత్యేక అనుమతులు ఇచ్చి నిందితులకు శిక్షపడేలా చూడాలన్నారు.

# వేములకొండ ఆధ్వర్యంలో పూలేకి నివాళులు



గుంటూరు (చైతన్యరథం): ప్రముఖ సంఘ సంస్కర్త... కుల నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించి రైతులు మరియు ఇతర తక్కువ కులాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే అని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకుడని, తన జీవితాంతం బాలికల విద్య కోసం పోరాడారని అన్నారు. గురువారం పూలే వర్ధంతిని గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావుపూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జోన్ 5 ఇన్‌ఛార్జ్ కోవెలమూడిరవీంద్ర పాల్గొన్నారు. జ్యోతీరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే మహిళా సమాజ విభాగానికి నాయకత్వం వహించారని, జ్యోతిరావు పూలే జీవితం ఈ దేశ ప్రజలకు ఆదర్శమని కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. తన కోసం తాను జీవించకుండా, తాను పుట్టిన జాతి జనుల విముక్తి కోసం జీవించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి హనుమంతరావు, గోళ్ళ ప్రభాకర్, కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, ఈరంటి వరప్రసాద్ బాబు, శ్రీవల్లి, పాటిబండ్ల బలరాం, షేక్ చిన్న బాజీ, బొంతల సాయి, కోసూరి సతీష్ బాబు, బెల్లంకొండ సురేష్, రాచకొండ లక్ష్మయ్య, పుల్లా సుందరంబాబు, వడ్డే శ్రీనివాసరావు, నాయుడు మధు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్, ఎలక్ట్రిసిటీ అధికారులతో ఎమ్మెల్యే గళ్ళా సమీక్షా

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం ఇంజనీరింగ్, ఎలక్ట్రిసిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ప్రధానంగా మంజూరైన పనులను అధికారులు ఎందుకు మొదలు పెట్టటం లేదని సూటిగా ప్రశ్నించారు. అధికారులు "కాంట్రాక్టర్లు మొదలు పెట్టటం లేదని" సమాధానం ఇవ్వగా పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకోవాలన్నారు. ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు పనులు ఎందుకు ముందుకు కదలటం లేదని ప్రశ్నించారు. అదే విధంగా బ్రాడిపేటలో మిగిలిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ప్రతి వీధి దీపం వెలగాలని, విస్తరించిన ప్రాంతాల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో తాగునీరు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, శివారు ప్రాంతాలకు నీటిని అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. చిన్న సమస్యలు కూడా పత్రికల్లో ప్రధాన శీర్షికన ప్రచురితమతుంటే అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు.



# టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు

◆'ప్రజా దర్బార్'లో వినతులు స్వీకరించిన చీఫ్‌విప్ జీవీ



అమరావతి (చైతన్యరథం): సమస్యలపై ప్రజావినతులు అందించేందుకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి బాధితులు పోటెత్తారు. గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు సమస్యలను చీఫ్ విప్ జీవీ దృష్టికి తీసుకెళ్లారు. అర్జీలు స్వీకరించి విచారించి చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్నా గత ఐదేళ్లుగా ప్రభుత్వ పథకాలు దక్కనివారు, వైసీపీ దౌర్జన్యాలు, అరాచకాలతో నష్టపోయిన బాధితులు, వివిధ తీవ్ర సమస్యలతో సతమతమవుతున్న వారు అర్జీలు ఇచ్చేందుకు పెద్దఎత్తున తరలివచ్చారు. వారి బాధలను శ్రద్ధగా ఆలకించి తగు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అర్జీలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే జిల్లాస్థాయి అధికారులతో జీవీ ఆంజనేయులు ఫోన్లో మాట్లాడి బాధితుల సమస్యల పరిష్కారం దిశగా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. వినతులు స్వీకరించడంతో పాటు వారితో చీఫ్ విప్ జీవీ ఆత్మీయంగా మాట్లాడారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన బాధితులతో పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. వైసీపీ దౌర్జన్యాలు, భూకబ్జాలు, రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, నివేశ స్థలాలు, తాగునీరు, రహదారుల నిర్మాణం, తదితర సమస్యలపై అర్జీలు అధికంగా వచ్చాయి.

# బలహీన వర్గాలకు జ్యోతిరావు పూలే సేవలు శ్లాఘనీయం

**◆మంత్రి సవిత నివాళి**

తిరుపతి (చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాలకు జ్యోతిరావు పూలే చేసిన సేవలు శ్లాఘనీయమని వెనుకబడిన తరగతుల సంక్షేమం, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం తిరుపతిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళల అక్షరాస్యతకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.





**ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే :కొనియాడిన మంత్రి డోల**

ఒంగోలు: సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహాత్మా జ్యోతిబా పూలే వంటి మహనీయుల అడుగుజాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాలను, వారి ఆదర్శాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఒంగోలు నగరంలోని నూతన కూరగాయల మార్కెట్ వద్ద గల మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి డోలా, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, నగర మేయర్ గంగాడ సుజాత, వివిధ బిసి సంఘాల ప్రతినిధులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ, మహాత్మా జ్యోతి బా పూలే సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దాదాపు ఆనాటి సామాజిక రుగ్మతలను రూపుమాపాలంటే విద్యతోనే సాధ్యమని గ్రహించి, తాను చదువుకోవడంతో పాటు మహిళా విద్యను ప్రోత్సహిస్తూ సామాజిక రుగ్మతలను సమాజం నుండి తరిమికొట్టేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. ఆ దంపతుల ఇద్దరు కూడా ఆనాడు సమాజంలో నెలకొన్న వివక్ష, మూఢ నమ్మకాలపై ఉద్యమాలు చేశారని మంత్రి అన్నారు. పూలే దంపతులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. దేశంలో మహిళా విద్యకు ఆద్యులు పూలే దంపతులన్నారు.

ఎపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, సామాజిక వివక్షతకు, అసమానతలకు వ్యతిరేకంగా 200 సంవత్సరాల క్రితమే పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతి బా పూలే అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాలు సమానంగా ఉన్నప్పుడే సమాజం కూడా గౌరవప్రదంగా, అభివృద్ధి పథంగా వుంటుందన్న ఆలోచనతో సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతి బా పూలే అని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మాకు గురువు, మాకు చైతన్య స్ఫూర్తి అని డా.బి.ఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. వారిని స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరిగే రుగ్మతలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, 200 సంవత్సరాల క్రితమే ఆనాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతి బా పూలే అని అన్నారు. స్త్రీ విద్య అవశ్యకతను గుర్తించి తన భార్యను కూడా చదివించి మహిళా విద్యకు కృషి చేసిన మహనీయులన్నారు.

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, సాంఘిక సంఘ సంస్కర్త, మహిళల అభివృద్ధికి, సమ సమాజ స్థాపన స్ఫూర్తిదాత అయిన మహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించడం జరిగిందన్నారు. స్త్రీ విద్య అవసరాన్ని గుర్తించి మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటుచేసి మహిళా విద్యకు కృషి చేశారన్నారు. అదేవిధంగా ఆనాడు సమాజంలో వున్న కుల వివక్షతను, మూఢనమ్మకాలపై పోరాడన్నారు. మనమంతా పూలేను ఆదర్శంగా తీసుకొని మన ప్రకాశం జిల్లాను కూడా సమగ్రాభివృద్ధికి, వంద శాతం అక్షరాస్యత జిల్లాగా మార్చడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి కార్పొరేషన్ ఈడి వేంకటేశ్వర రావు, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వర రావు, ఎస్. సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు నీలం నాగేంద్ర రావు, గంట సుబ్బారావు, దారా అంజయ్య, బంకా చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఎమ్మెల్యేకు శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యుల శుభాకాంక్షలు

గిద్దలూరు (చైతన్యరథం): గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పీఏసీ సభ్యులుగా ఎన్నికైన ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నంద్యాల శ్రీనివాసులు, ఓబిలిబోయిన వెంకటయ్య, దారం గురువయ్య, చల్లా రమేష్, బాలగురువయ్య, మొర్రి పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు ఆశీస్సులతో అభివృద్ధిపథంలో కావలి



**◆ కావలి ట్రంక్ రోడ్డుకు పార్వతమ్మ పేరు**

**◆ మందాడి చెరువును ట్యాంక్ బండ్‌గా మారుస్తా**

**◆ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి స్పష్టీకరణ**

కావలి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చెరువులు జలకళను సంతరించుకున్నాయని, నియోజకవర్గంలో రైతులు వరి నారుమళ్ళు వేసుకుంటూ సంతోషంగా ఉన్నారని అన్నారు. పేదలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో అనారోగ్య బాధితులకు నిధులు మంజూరు చేస్తున్న చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. వివిధ మండలాల్లో సిమెంట్ రోడ్డు పనులకు నూతనంగా రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో పెద్దఎత్తున సిమెంట్ రోడ్డులు వేస్తున్నామని తెలిపారు. కావలి ట్రంక్ రోడ్డుకు పార్వతమ్మ పేరును ప్రతిపాదించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలపడం జరిగిందని, త్వరలో గెజిట్ విడుదల కానుందన్నారు. కావలి మినీ స్టేడియం పూర్తి చేయడానికి ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నదని తెలిపారు. మందాడి చెరువును ట్యాంక్ బండ్‌గా మారుస్తామని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని, చెరువుకు, రోడ్డుకు మధ్య ఈట్ స్ట్రీట్ ను కూడా ఏర్పాటు చేస్తామని, నిధులు కూడా మంజూరు అయ్యాయని తెలిపారు. చంద్రబాబు ఆశీస్సులతో కావలిని కనకపట్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, బండి అమర్ రెడ్డి, తిరువీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, జనిగర్ల మనోహర్, దావులూరి దేవకుమార్, భీమవరపు బాలాజీ, ఆది యాదవ్, తదితరులు పాల్గొన్నారు..

**సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో వివిధ హాస్పిటల్లో చికిత్స పొందిన 15 మందికి సంబంధించిన రూ. 26,89,866 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# మంత్రి నారాయణ విమర్శిస్తే పుట్టగతులు ఉండవు

**- టీడీపీ మహిళా నగర అధ్యక్షులు రేవతి, విజయమ్మ**



నెల్లూరు, చైతన్యరథం: మంత్రి నారాయణను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని టీడీపీ నగర అధ్యక్షురాలు రేవతి, విజయమ్మ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భవన్‌లో గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.. మంత్రి నారాయణ మీద విమర్శలు చేసే స్థాయి కోర్టు దొంగ కాకాణికి లేదని, కాకాణి బతుకేందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసని, కోర్టులో డాక్యుమెంట్లు దొంగతనం చేసిన చరిత్ర అయినది. గోవర్ధన్ రెడ్డి కాకమ్మ కబుర్లు నమ్మే స్థితిలో ప్రజలు లేరు.. వైసీపీ నేతలు పార్టీలోకి వస్తామన్నా.. తీసుకోవడానికి మేము సిద్ధంగా లేము. మంత్రి నారాయణ మనస్తత్వం తెలిసికూడా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి విమర్శలు చేయడం దారుణమన్నారు. వైసీపీ నేతలపై దాడులు చేయించాల్సిన అవసరం మాకు లేదు. బంధువుల మధ్య జరిగిన గొడవలో సాకేష్ గాయపడ్డారు. సాకేష్ పై జరిగిన దాడిలో టీడీపీ నేతల ప్రమేయం లేదు. మా పై తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మేము కేసులు పెడతామని భయపడే మాపై అసత్య ఆరోపణలు 'చేస్తున్నారని, సొంత డబ్బులతో కార్యకర్తలను నేతలను ఆదుకుంటున్న గొప్ప మనసున్న వ్యక్తి మంత్రి నారాయణ అని, నెల్లూరు జిల్లా అని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు నారాయణ కృషి చేస్తున్నారని, అమరావతి నిర్మాణంలో నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తి కీలక పాత్ర పోషించడం జిల్లా ప్రజలకు గర్వకారణం అని అన్నారు. మంత్రి నారాయణపై అవాకులు చవాకులు తెలిస్తే.. చూస్తూ ఊరుకోమని.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ హెచ్చరించారు.



# 'మిథాని' ఏర్పాటులో ముందడుగు

**- మిథాని ఏర్పాటుపై కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించిన ఎంపీ**

**- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

నెల్లూరు (చైతన్యరథం): ఉమ్మడి నెల్లూరు జిల్లా అభివృద్ధిలో కీలకం కానున్న మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ ( మిథాని) పరిశ్రమ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విన్నవించారు. గురువారం రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ఎంపీ వేమిరెడ్డి..మిథాని పరిశ్రమ ఏర్పాటుపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రూ.3982.00 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు అయ్యే ఈ పరిశ్రమ ద్వారా దాదాపు 10 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని మిథాని పరిశ్రమ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం బొడ్డువారిపాలెం గ్రామం వద్ద 110 ఎకరాలు కేటాయిస్తూ 2017లో ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. 2019 అక్టోబర్‌లో మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని)కు కాకుండా మిథాని, నాల్కో జాయింట్ వెంచర్ ఉత్కర్ష అల్యూమినియం ధాతు నిగమ్ లిమిటెడ్‌కు భూ బదిలీ చేయాలని నిర్ణయించారు. దాంతో ఏపీఐఐసీ 2020లో 110 ఎకరాల భూ బదిలీ పూర్తిచేసింది. అనంతరం ఉత్కర్ష అల్యూమినియం ధాతు నిగమ్ లిమిటెడ్ కాంపౌండ్ వాల్‌ను నిర్మించిందన్నారు. అలాగే కనిగిరి రిజర్వాయర్ నుంచి నీటిని అందించేందుకు నీటిపారుదల శాఖ సుముఖత వ్యక్తం చేసిందన్నారు. పర్యావరణ అనుమతులు కూడా మంజూరయ్యాయని, కానీ పనులు ముందుకు సాగలేదం లేదన్నారు. వీటన్నింటినీ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన ఎంపీ వేమిరెడ్డి.. త్వరితగతిన పరిశ్రమ నిర్మాణ పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమకు సంబంధించి చాలా అనుమతులు పూర్తయినా ప్రాజెక్టు పనులు మాత్రం ముందుకు సాగడం లేదని, గత నాలుగేళ్లుగా ఎలాంటి పురోగతి లేదని తెలిపారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతిపాదిత పరిశ్రమ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. పరిశ్రమ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పెనుకొండ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

◆సభ్యత్వ నమోదులో పెనుకొండను అగ్రస్థానంలో నిలుపుదాం

◆పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేసిన మంత్రి సవిత



పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ పట్టణాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని మంత్రి సవిత అన్నారు. సత్యసాయి జిల్లా పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ సమిష్టి కృషితో పెనుకొండ మున్సిపాలిటీని మరింతగా అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని ఆయా వార్డులకు సంబంధించిన నాయకులు సమన్వయం తో ఆయా వార్డులోని సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని మంత్రి నాయకులకు సూచించారు. బాబయ్య స్వామి దర్గా అభివృద్ధికి మంత్రి ఫరూక్ కోటి రూపాయలు నిధులు కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. బాబయ్య స్వామి ఉరుసుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు మరింత వేగవంతం చేయాలని నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో 85 వేలకు పైగా సభ్యత్వ నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటికే సగానికి పైగా పూర్తి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలో పింఛన్ల పెంపుతో పాటు పలు హామీలు నెరవేర్చామని.. వీటిపై సంతృప్తిగా ఉన్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సభ్యత్వ నమోదు వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ నాయకులు, కార్యకర్తలు మరింత చొరవ చూపి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. మీకు ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



అనంతపురం (చైతన్యరథం): మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా అనంతపురంలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏపీఎస్ఆర్టీసీ కడప జోన్ చైర్మన్ పూల నాగరాజు, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు.

**సమ సమాజ స్థాపనకు పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే:**

**ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి నివాళి**

ఎమ్మిగనూరు (చైతన్యరథం): మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని సమాజానికి చాటి చెప్పిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ ఆ మహనీయుని బాటలో నడవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. నేడు చంద్రబాబు ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సామాజిక విముక్తి ప్రదాత పూలే:అమీర్‌బాబు**

కడప (చైతన్యరథం): సామాజిక కార్యకర్తగా మహాత్ముడిగా కొనియాడబడే జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు కడప నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలో ఉన్న ఆయన కార్యాల యంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు, టీడీపీ బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండరామ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు జ్యోతిరావు పూలే చేసిన సామాజిక సేవ శ్లాఘనీయమన్నారు. మహిళల అక్షరాస్యతకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. పూలే సేవలు ఆదర్శనీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహాత్మ జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడుస్తూ బీసీల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. బీసీలకు అత్యంత ప్రాధాన్యతినిస్తూ.. వారి అభ్యున్నతికి పెద్దపీట వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కడపజిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ఆమూరి బాలదాసు, టీడీపీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, టీడీపీ నాయకులు కరీముల్లా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 30న పెన్షన్లు పంపిణీ

అట్లూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పెన్షన్లు డిసెంబర్ 1వ ఆదివారం సెలవు దినం కావడంతో బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల పెన్షన్‌దారులు అందరికీ నవంబర్ 30నే పెన్షన్ పంపిణీ చేస్తారని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మంచూరు సూర్యనారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షన్‌దారులు అందరూ నవంబర్ 30నే తమ తమ గ్రామాల్లో అందుబాటులో ఉండాలని అధికారులు తమ తమ ఇండ్లకే తరలివచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ విషయాన్ని అవ్వ, తాతలు, వితంతువులు, వికలాంగులు, తలసేమియా బాధితులు, డయాలసిస్ బాధితులు వివిధ రకాల పెన్షన్‌దారులు గమనించాలని ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.



# అసత్యాలు వల్లె వేయడం రాచమల్లు నైజం

◆టీడీపీ నాయకుల ధ్వజం

ప్రొద్దుటూరు (చైతన్యరథం): తన మాటలతో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, ఆయన తనయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిపై అసత్యాలు వల్లె వేయడం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నైజం అని తెలుగు కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్ , టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య విమర్శించారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. గత 2 రోజుల క్రితం కడపలో ఒక టెండర్ విషయమై టిడిపి నాయకులు వైసిపి నాయకులపై దాడులు చేశారనీ, పోలీసులపై విశ్వాసం లేక ఫిర్యాదు చేయలేదని జిల్లా ఎస్పీ నంద్యాల కొండారెడ్డికి అడ్డుకట్ట వేయాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. తన మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం రాచమల్లుకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఈ టెండర్ల వివాదంలో అధికారులు కానీ, వైసిపి నాయకులు కానీ ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. అదేవిధంగా వైసిపి వారే 50 కార్లలో వెళ్లి దౌర్జన్యం చేస్తే తమ వారిపై అభాండాలు వేయడం అవివేకమన్నారు. గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి ప్రొద్దుటూరులో రెండవ ఎమ్మెల్యేలా వ్యవహరించారని, వారి అనుయాయులు కాకుండా వేరే వారికి టెండర్లు కూడా దక్కనివ్వలేదని గుర్తు చేశారు. అదేవిధంగా గత వైసిపి పాలనలో మున్సిపాలిటీలో అన్నీ ఎక్సెస్ టెండర్లు వచ్చిన విషయం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మరిచారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో అన్నీ లెస్ టెండర్లు వస్తున్నాయని వివరించారు. మాజీ ఎమ్మెల్యే, వారి అనుయాయులు ఇకనైనా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, తమ టిడిపి నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. లేని పక్షంలో ఆరోపణలు నిరూపించాలన్నారు. తాము వైసిపి వారిపై ఆరోపణలు నిరూపిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు నిజానిజాలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చౌదం వెంకట కొండయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి సహకారమివ్వాలి

◆విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కోరిన మాజీ మంత్రి పల్లె



అనంతపురం (చైతన్యరథం): అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాలో విద్యాభివృద్ధికి తగిన సహకారం ఇవ్వాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్‌ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి కోరారు. అనంతపురం ఆర్‌డిటి విశ్రాంతి భవనంలో ఉన్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజవర్గ పరిధిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ దృష్టికి తీసుకువచ్చారు. సత్యసాయి జిల్లా విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అలాగే అక్రమంగా డిప్యూటేషన్‌పై వచ్చిన వారిని అక్కడ నుండి బదిలీ చేసి, ఆ స్థానంలో అర్హులైన సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై స్పందించిన కోన శశిధర్ మాట్లాడుతూ, అనంతపురం ఉమ్మడి జిల్లాల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



**తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి భరత్, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు**